నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
ఆదివారం | 13 | ఏప్రిల్ | 2025 | పేజీలు : 16

## బిఆర్ఎస్ మహాసభకు పోలీసుల అనుమతి

సభ సజావుగా జరిగేందుకు సహకరిస్తామన్న ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీ ఆర్ ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్

6 లో



పంచముఖిలో ఘనంగా వీర హనుమాన్ విజయోత్సవం

3 లో



## పేదవారికి సన్న బియ్యం అందించడం ప్రభుత్వ ధ్యేయం





- రేషన్ డీలర్ లు ప్రభుత్వ లక్ష్యాన్ని విస్మరిస్తే కఠిన చర్యలు
- రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ
- రేషన్ కార్డు లబ్ధిదారుని ఇంటికి స్వయంగా వెళ్లి సహపంక్తి భోజనం చేసిన మంత్రి కొండా సురేఖ, కలెక్టర్, కమిషనర్
- మంత్రి రాకతో సంతోషాన్ని వ్యక్తం చేసిన దేశాయిపేట కాలనీవాసులు

2 లో

## ఉమ్మడి వరంగల్ జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేద్దాం

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, ఏప్రిల్ 12 ,మేజర్ న్యూస్ సూర్య: ఉమ్మడి వరంగల్ జిల్లాను ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో సమగ్ర అభివృద్ధికి కృషి చేద్దామని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క అన్నారు. శనివారం హనుమకొండ మిగతా 2లో..

పనులకు సంబంధించిన బిల్లులను చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నాం

నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సంబంధిత టెండర్ దారులను బ్లాక్ లిస్టులో పెట్టండి

గ్రామాలలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలి: మంత్రి అనసూయ సీతక్క

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, మహిళా, శిశు సంక్షేమ శాఖలపై మంత్రి సమీక్ష

## ప్రజల ప్రేమనే నా ఆస్తి

పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిందే బీఆర్ఎస్ పార్టీ

పార్టీ ఫిరాయింపు లపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ పార్టీ కి లేదు

దేవునూరి అటవీ భూములలో ఒక గుంట భూమి కబ్జా చేసిన నీ ఇంట్లో గులాం గురి చేస్తా

నిరూపించకపోతే నా ఇంట్లో గులాం గిరి చేయాలి

స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

8 లో





## బీఆర్ఎస్ సభకు ఎవరైనా అడ్డు పడితే ప్రజలే బుద్ది చెబుతారు

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

కేసీఆర్ , కేటీఆర్ ను విమర్శించే స్థాయి రాజేందర్ రెడ్డికి లేదు

అడ్డిమార్ గుడ్డి దెబ్బలో గెలిచిన రాజేందర్ రెడ్డి

మాజీ ప్రభుత్వ చీఫ్ దాస్యం వినయ్ భాస్కర్

నీతులు, చట్టాలు చెప్పే శ్రీహరి రాజీనామా చేయాల్సిందే: పల్లా రాజేశ్వర్ రెడ్డి

4 లో

## గుండెపోటుతో మొగుళ్ళపల్లి ఎంపీడీవో హుస్సేన్ మృతి

చికిత్సకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి

వచ్చేనెల మేలో హుస్సేన్ రిటైర్డ్



4 లో

# ఉమ్మడి వరంగల్ జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేద్దాం



మొదటి పేజీ తరువాయి..

జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా పంచాయతీరాజ్ మిషన్ భగీరథ, మహిళా, శిశు సంక్షేమ శాఖలపై మంత్రి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క మాట్లాడుతూ రోడ్డు అభివృద్ధి పనులను చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సంబంధిత టెండర్ దారులను బ్లాక్ లిస్టు లో పెట్టాలన్నారు. రోడ్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఎలాంటి బేషజాలు లేకుండా ఉమ్మడి వరంగల్ జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేసుకుందామని అన్నారు. హైదరాబాద్ తర్వాత రెండో పెద్ద జిల్లా అయిన వరంగల్ ను అభివృద్ధి చేసుకోవడానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేద్దామన్నారు. ఎస్సీ డెవలప్మెంట్ కింద ఇచ్చిన సిసి రోడ్లను అధికారులు పూర్తి చేయాలని తెలిపారు. అధికారులు కాంట్రాక్టర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేసి పూర్తయ్య విధంగా దృష్టి సారించాలన్నారు. పనులకు సంబంధించిన బిల్లులను చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. వారం రోజుల్లో అన్ని టెండర్లు పూర్తిచేసుకుని పనులను ప్రారంభించాలన్నారు. రోడ్లు ఇక అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టడానికి సమీక్ష సమావేశాన్ని అధికారులతో నిర్వహించినట్లు పేర్కొన్నారు. పనులు నాణ్యతగా ఉంటేనే బిల్లులు చెల్లిస్తామన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో రోడ్లు, ఇతర అభివృద్ధి పనులను త్వరగా పూర్తయ్యే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. బాగా పని చేసిన కాంట్రాక్టర్లకు మిగతా చోట్ల పనులను అప్పగిస్తామన్నారు. గడువును నిర్ణయించుకొని పనులు పూర్తయ్య విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. అంగన్వాడి కేంద్రాలను మరింత బలోపేతం చేస్తూ జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రాలలో పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఇందిరా మహిళా శక్తి భవనాలు పూర్తి కానిచోట్ల పనులను త్వరగా ప్రారంభించాలన్నారు. గ్రామాలలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. ట్యాంకుల మరమ్మతులు ఉన్నట్లయితే సత్వరమే చేయించాలని తెలిపారు. అంగన్వాడి



కేంద్రాలలో పిల్లల సంఖ్య తక్కువ ఉన్నచోట్ల సమీపంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణకు తరలించే విధంగా చర్యలు చేపట్టాలని మహిళా శిశు సంక్షేమ శాఖ రాష్ట్ర కార్యదర్శి అనితా రామచంద్రన్ కు సూచించారు. అన్ని అంగన్వాడి కేంద్రాలలో తాగునీరు, టాయిలెట్స్, తదితర సౌకర్యాలను సమకూర్చే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. సమావేశంలో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ తన నియోజకవర్గం లో



పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో కంకర వేసిన రోడ్లు అసంపూర్తిగా ఉన్నాయని వాటిని పూర్తిచేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా ఎస్సీ కాలనీల్లో సీసీ రోడ్లు పూర్తి అయ్యేవిధంగా కృషి చేయాలన్నారు. జనగామ జిల్లాలో రోడ్లు, ప్రభుత్వ భవనాలు, వంతెన, ఇతర అభివృద్ధి పనులు, సమస్యలను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, మహబూబాబాద్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యానారాయణ రావు మాట్లాడుతూ తమ నియోజకవర్గాలలోని అసంపూర్తిగా ఉన్న రోడ్లు, ఇతర అభివృద్ధి పనులను పూర్తి చేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నగరంలోని అంగన్వాడి కేంద్రాల్లో సరైన వసతులు లేవని, వసతులు కల్పించాలని ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. సమావేశంలో వరంగల్ మహబూబాబాద్ ఎంపీలు డాక్టర్ కడియం కావ్య, పోరిక బలరాం నాయక్, నగర మేయర్ గుండు సుధారాణి, రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ సెక్రటరీ అనితా రామచంద్రన్, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, పంచాయతీరాజ్ ఈఎన్సీ కనక రత్నం, ఆర్డబ్ల్యూఎస్ ఈఎన్సీ కృపాకర్ రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా కు సంబంధించిన అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.







# పేదవారికి సన్న బియ్యం అందించడం ప్రజా ప్రభుత్వ ధ్యేయం

వరంగల్ , ఏప్రిల్ 12, మేజర్ న్యూస్ సూర్య: దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న నిరుపే దలందరికీ ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఘనత ము మ్మాటికీ రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుందని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావ రణ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. శనివారం వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధి 12వ డివిజన్ దేశాయిపేట కు చెందిన పూర్ణచందర్ ఆహ్వానం మేరకు వారి స్వగృహం లో మంత్రి సన్న బియ్యం తో వండిన ఆహారాన్ని వారి కుటుంబ సభ్యులు, జిల్లా కలెక్టర్ బల్దియా కమిషనర్ తో కలిసి సహా పంక్తి భోజనం చేశారు. అనంతరం మంత్రి కొండా సురేఖ కుటుంబం లోని మహిళలకు చీరలను బహుమతిగా అందించి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ దారిద్య రేఖకు దిగువన ఉన్న నిరుపేదలందరికీ సన్నబియ్యం అందించిన ఘనత కేవలం ప్రజా ప్రభుత్వానికే దక్కుతుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించడం జరిగిందని, పేద ప్రజలకు సన్న బియ్యం అందించాలని ముఖ్యమంత్రి కళ అని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మేనిఫెస్టోలో సూచించిన విధం గా ఇచ్చిన మాటకు కట్టుబడి వరికి రూ .500 బోనస్ అందించడం జరిగిందని అన్నారు. ఇటీవల కాలంలో రైతులు పెద్ద ఎత్తున వరి పంటను సాగు చేసి అధిక దిగుబడులను సాధించి మైలురాయిని చేరుకున్నారని, గత ప్రభుత్వాలకు భిన్నంగా రైతులు పండించిన సన్న బియ్యాన్ని ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నామని, అంతేకాకుండా ప్రతి కుటుంబంలోని ఒక్కరికి 6 కిలోల సన్నబియ్యం ఇవ్వాలని సంకల్పించి అన్ని నియోజకవర్గాలలో ఇట్టి కార్యక్రమాన్ని అమలు చేస్తూ ముఖ్యమంత్రి ఆదేశం మేరకు సంబంధిత నియోజక వర్గాల్లో శాసనసభ్యులు, మంత్రులు, లబ్ధిదారుల గృహాల్లో వారితో



కలసి సన్న బియ్యంతో భోజనం చేయడం జరుగుతుందని అన్నారు. దేశాయ్ పేటలో పూర్ణచందర్ గృహంలో వారి కుటుంబ సభ్యులు చక్కని రుచికరమైన భోజనాన్ని ఆత్మీయం గా అందించారని వారి కుటుంబ సభ్యులతో కలిసి సహా పంక్తి భోజనం చేయడం సంతోషం గా ఉందని తెలిపారు. వారు అందించిన ఆతిథ్యాన్ని మరచిపోలేనని మంత్రి హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం అధికారంలో ఉన్నంత వరకు సన్న బియ్యం పంపిణీ కొనసాగుతుందని, సన్న బియ్యం పంపిణీ దేశ చరిత్రలో వెలిగిపోతుందని పేర్కొన్నారు. ప్రజలను ఆదుకుంటూ సన్న బియ్యం, గృహ జ్యోతి,



మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం ,500 గ్యాస్ సిలిండర్ లాంటి పథకాల ద్వారా ఒక్కో రేషన్ కార్డ్ లబ్ధిదారులకు నెలకు రూ.2,500 ఆదా జరుగుతుందని తెలిపారు. రేషన్ డీలర్లు ఏలాంటి అక్రమాలకు పాల్పడినా బియ్యాన్ని కల్తీ చేసినా ప్రభుత్వం క్షమించదని, కలెక్టర్, రెవిన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తారని తెలిపారు. అక్రమాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. సత్య శారద ,బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే ,అదనపు కలెక్టర్ సంధ్యా రాణి, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ సంధ్యారాణి కార్పొరేటర్ లు కావేటి కవిత, బస్వరాజు కుమార స్వామి, చింతాకుల అనిల్ కుమార్ ,ఆర్ డి ఓ సత్యపాల్ రెడ్డి, తహసీల్దార్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# పంచముఖలో ఘనంగా వీర హనుమాన్ విజయోత్సవం

## పెద్దసంఖ్యలో హాజరైన దీక్షాపరులు



గీసుగొండ ఏప్రిల్ 12 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారి పక్కన ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో చైత్ర పౌర్ణమి సందర్భంగా శ్రీమద్ హనుమదారాధనోత్సవము,వీర హనుమాన్ విజయోత్సవం వైభవంగా జరిగింది. ఉదయం నుంచే స్వామివారికి పలు రకాల అర్చనలు, అభిషేకాలు,ప్రత్యేక పూజలు నిర్వహిం చినట్లు ఆలయ ప్రధాన అర్చకులు జాగర్లపూడి అయ్యప్ప



శర్మ తెలిపారు.41 రోజుల మండల దీక్షలకు చివరి రోజు కావడంతో హనుమాన్ భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి మాలా ధారణ చేసుకున్నారని అన్నారు.రామ లక్ష్మణ జానకీ ,జై.. బోలో హనుమాన్ కీ...రామ భక్త హనుమాన్ కీ జై..అనేఅంజన్న దీక్షాపరుల సంకీర్తనలు పంచముఖ క్షేత్రంను ఆవహించాయి. దీం తో ఆలయ పరిసరాలు భక్తి పారవశ్యంతో పులకించాయి. కాగా భక్తులకు ఎలాంటి ఇబ్బం దులు తలెత్తకుండా ఆలయ నిర్వాహకులు సీతా ఆనంద్ సా బ్రదర్స్ అన్ని ఏర్పాట్లు చేశారు.

## దుబ్బపేటలో పోషన్ పక్వాడా



మల్హార్, ఏప్రిల్ 12 మేజర్ న్యూస్ సూర్య : మహాదేవపూర్ ప్రాజెక్టు సిడిపిఓ రాధిక,సూపర్ వైజర్ భాగ్య లక్ష్మి ఆదేశాల మేరకు దుబ్బపేట గ్రామంలో అంగన్ వాడి కేంద్రంలో పోషన్ పక్వాడా కార్యక్రమాన్ని అంగన్వాడీ టీచర్ సి.హెచ్ సత్యవతి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు పోషకాలు ఎక్కువ ఉండే ఫుడ్ చిన్నారులు,గర్భిణులు, తల్లులు తీసుకోవాలని సూచించారు.అంగన్ వాడిల్లో అందజేస్తున్న బాలామృతం, కోడిగుడ్డు సద్వినియోగం చేసుకోవాలన్నారు .గర్భిణులు, మహిళలు, చిన్నారులకు ఆరోగ్యకరమైన, పోహకాహారాన్నీ ప్రోత్సహించడమే పోషన్ పక్వాడా ఉద్దేశ్యమన్నారు.ఆయా, తల్లులు,చిన్నారులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

## భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

## తిరుమలగిరిలో పల్లె దవాఖాన ప్రారంభం

రేగొండ,ఏప్రిల్ 12,మేజర్ న్యూస్ (సూర్య) : భూపాలపల్లి నియోజవర్గం రేగొండ మండలం తిరుమలగిరి గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో ఎన్ హెచ్ఎం నిధులతో నూతనంగా నిర్మించిన పల్లె దవాఖానాను శనివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అంతకుముందు ఎమ్మెల్యేకు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, గ్రామస్తులు శాలువాలు కప్పి స్వాగతం పలికారు. పల్లె దవాఖానా ప్రారంభం





అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజల ఆరోగ్యమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే అన్నారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంతాల్లో సరైన మౌలిక, వైద్య సదుపాయాలు లేక గ్రామీణ ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడ్డారని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్ర ప్రజల ఆరోగ్యం, అభివృద్ధి, సంక్షేమం కోసం రాష్ట్రంలో మరిన్ని పల్లె దవాఖానాలు నిర్మించేందుకు సీఎం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సూరం వీరేందర్, ఎన్ఎస్ఆర్ అధినేత సంపత్ రావు, జిల్లా వైద్యాధికారి మధుసూదన్, మండల వైద్యాధికారి హిమబిందు, జిల్లా, మండల కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పంచముఖ ఆలయంలో జిల్లా జడ్జి చండీశ్వరి దేవి పూజలు




గీసుగొండ ఏప్రిల్ 12 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారి పక్కన ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో చైత్ర పౌర్ణమి సందర్భంగా వరంగల్ జిల్లా ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జడ్జి చండీశ్వరి దేవి కుటుంబ సభ్యులతో కలసి ప్రత్యేక పూజలు చేశారు.కార్యక్రమంలో ఆలయ అర్చకులు జాగర్లపూడి అయ్యప్ప శర్మ,ఆలయ నిర్వాకులు సీతా ఆనంద్ సా బ్రదర్స్, పాల్గొన్నారు.

## శ్రీపాద వర్ధంతి ని ఘనంగా నిర్వహించాలి

### కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ దండు రమేష్



మల్హార్, ఏప్రిల్ 12 మేజర్ న్యూస్ సూర్య : మంథని నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం తన చివరి శ్వాస వరకు అహర్నిశలు తపించి చివరకు తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహనీయులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాదరావు 26 వ వర్ధంతి వేడుకలను నేడు ఆదివారం కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి జిల్లా, మంథని,నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాలని భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ చైర్మన్ దండు రమేష్ శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంథని నియోజకవర్గ ప్రాంత ప్రజలకు స్వర్గీయ శ్రీపాద రావు ఎలాంటి అభివృద్ధి చేయాలని కలలు కన్నారో వారి ఆశయాలను సజీవంగా ఉండేలా వారి వారసత్వాన్ని పుణికి పుచ్చుకుని రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, శ్రీపాద ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీను బాబు నేను సైతం అంటూ అనుక్షణం ప్రజలకు అందుబాటులో ఉంటూ తండ్రి శ్రీపాద చూపిన ప్రజా సేవలో నిమగ్నమై ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు.

# కొమ్మాల ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

## జాతర విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు

## పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

గీసుగొండ ఏప్రిల్ 12 మేజర్ న్యూస్ (సూర్య): కొమ్మాల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.శనివారం కొమ్మాల శ్రీలక్ష్మి నరసింహ స్వామీని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అంతకు ముందు ఆలయ పూజారులు సాంప్రదాయ పద్ధతులతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం సన్నిధిలో ప్రతి శనివారం నిర్వహించనున్న మహా అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నిశాఖల అధికారులు,సిబ్బంది,ప్రజాప్రతినిధుల సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో జాతర నిర్వహించారని, కొమ్మాల జాతర అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.





అనంతరం జాతర విజయవంతం చేసిన సందర్భంగా అధికారులు,ప్రజా ప్రతినిధులను ఎమ్మెల్యే అభినందనలు తెలిపి,శాలువాతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో మాామునూరు ఏసిపి తిరుపతి,ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వరరావు,అర్చకులు చక్రవర్తుల శ్రీనివాస్ ఆచార్యులు,రామాచార్యులు, ఆలయ కమిటీ చైర్మన్ కడారి రాజు పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం



**మహిళలకు పెట్రోల్ పంపు,**

**సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు**

**రైతులను ఇబ్బందులకు గురిచేసే మిల్లర్లపై ఉక్కుపాదం**

**సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకం**

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

శాయంపేట, ఏప్రిల్ 12, మేజర్ న్యూస్ సూర్య : రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం ప్రతి కార్యక్రమం మహిళల పేరుపై చేపడుతున్నామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల సమైక్యకు రూ.1 కోటి 59 లక్షల 60 వేల వడ్డీలేని రుణాల చెక్కును పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో మండల సమాఖ్య కు బస్సు మంజూరు చేస్తామని సీఎం అంటే తాను శాయంపేట మండలాన్ని ఎంచుకున్నానని తెలిపారు.గోవిందాపూర్ నుండి కొత్తగట్టు సింగారం వరకు ఉన్న ప్రభుత్వ భూమిలో మహిళా సంఘ సభ్యుల కోసం పెట్రోల్ పంపులు,సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.అలాగే దాన్య దిగుమతి వద్ద రైస్ మిల్లర్లు కోతలకుపాల్పడితే మిల్లు సీజ్ చేయించి, జైలుకు పంపుతామని తీవ్రంగా హెచ్చరించారు.

### దళిత కాలనీలో భోజనం

మండల కేంద్రంలోని దళితకాలనిలో సన్నబియ్యం లబ్దిదారులు మారపెల్లి బాబు– మాలత ఇంట్లో భోజనం చేశారు. దేశ చరిత్రలో సన్నబియ్యం



పంపిణీ చారిత్రాత్మకమని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో మేన శ్రీను, ఆర్డీవో నారాయణ, ఎంపీడీవో ఫణిచంద్ర, డీటీ ప్రభావతి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, నాయకులు చంద్రప్రకాష్, చక్రపాణి, బుజ్జన్న, రఘుపతి రెడ్డి చిట్టి రెడ్డి రాజిరెడ్డి జంగారెడ్డి ఐలయ్య క్రిష్ణమూర్తి, రవి, కట్టయ్య, శంకర్, రాజేందర్, వరదరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





## నేషనల్ హైవే భూ సేకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్ , ఏప్రిల్ 12, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో జాతీయ రహదారి 163 భూ సేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లో జిల్లాలోని సంగెం, పర్వతగిరి, గీసుగొండ, నెక్కొండ మండలాల్లోని గ్రామాల్లో 38.20 కిలో మీటర్ల మేర గ్రీన్ ఫీల్ నేషనల్ హైవే కోసం చేపట్టిన భూ సేకరణ ప్రక్రియ పురోగతిపై ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం హెచ్ ఏ ఐ. దివ్య, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణిలతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో పర్యవేక్షకులు శ్రీకాంత్ జాతీయ రహదారు ల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో మొగుళ్ళపల్లి ఎంపీడీవో హుస్సేన్ మృతి

**చికిత్సకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి**

**వచ్చేనెల మేలో హుస్సేన్ రిటైర్డ్**



భూపాలపల్లి రూరల్ (మొగుళ్ళపల్లి) మేజర్ న్యూస్ సూర్య: భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల ఎంపీడీవో మహమ్మద్ హుస్సేన్ గుండెపోటుతో శనివారం మృతి చెందారు. పరకాల పట్టణం కు చెందిన మహ్మద్ హుస్సేన్ చిట్యాల ఎంపీడీవో కార్యాలయంలో టైపిస్టుగా ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించి అంచెలంచలుగా ఎదిగారు. చిట్యాల టైపిస్టు నుండి పదోన్నతి పొంది సూపరిండెంట్ గా విధులు నిర్వహిస్తూనే గత సంవత్సరం మొగుళ్ళపల్లి ఎంపీడీవో గా బాధ్యత స్వీకరించారు.. గత సంవత్సరం నుండి మొగుళ్ళ పల్లి ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తూ.. గత రెండు మూడు రోజుల నుండి అనారోగ్య కారణాలతో సెలవు పై వెళ్లారు. ఈ క్రమంలో శుక్రవారం అస్తవస్థకు గురైన హుస్సేన్ మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యంలో గుండెపోటుతో మృతి చెందినట్లు తెలిసింది. ఎంపీడీవో హుస్సేన్ మరణ వార్తతో మొగుళ్ళపల్లి ఎంపీడీవో కార్యాలయం బోసిపోయింది. పలువురు ఉద్యోగులు సంతాపం తెలిపారు. ఎంపీడీవో హుస్సేన్ వచ్చేనెల మే లో రిటైర్డ్ కానున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.



## బీఆర్ఎస్ సభకు ఎవరైనా అడ్డు పడితే ప్రజలే బుద్ధి చెబుతారు

హనుమకొండ, ఏప్రిల్ 12, మేజర్ న్యూస్: బీఆర్ఎస్ సభ కు ఎవరైనా అడ్డుపడితే ప్రజలే బుద్ది చెబుతారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు తాడికొండ రాజయ్య, నన్నపునేని నరేందర్ లతో కలిసి మాట్లాడుతూ పల్లా రాజేశ్వర్ రెడ్డి , రాజయ్య, కేసీఆర్ , కేటీఆర్ లను ఇష్టం వచ్చినట్లు కడియం శ్రీహరి తిట్టడంను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. శ్రీహరి ఎన్టీఆర్, చంద్రబాబు కేసీఆర్ లను మోసం చేసి పార్టీ మారినాడని తెలిపారు. శ్రీహరికి దమ్ము ధైర్యం ఉంటే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూకేసీఆర్, కేటీఆర్ను విమర్శించే స్థాయి రాజేందర్ రెడ్డికి లేదని రాజేందర్ రెడ్డి అడ్డిమార్ గుడ్డి దెబ్బలో గెలిచారని అన్నారు. పెద్దోళ్ల ను తిడితే పెద్దోడిని అయిపోతామని అనుకునే నా యకుల్లో ప్రప్రథముగా రాజేందర్ రెడ్డి ఉంటాడని తెలిపారు. కేసీఆర్ సూర్యుడి లాంటి వాడు అటువంటి ఆయన మీద విమర్శలు అంటే సూర్యుడి మీద ఉమ్మువేస్తే నీ మీదే పడుతుందన్నారు. కేసీఆర్, మా సభ గురించి, మా పరిమిషన్ గురించి మాట్లాడే స్థాయి లేదన్నారు. అనంతరం పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కడియం శ్రీహరి మాట్లాడిన మాటలకు మేము, మా కార్యకర్త లు సమాధానం ఇస్తే జైళ్లకు పంపుతా అంటున్నారని కేసులు పెడుతామని అంటున్నారని తెలిపారు. శ్రీహరి నీతులు చెబుతూ బూతులు మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. నీతులు చెప్పే శ్రీహరి చట్టాలు చెప్పే శ్రీహరి పార్టీ ఫిరాయించారని చెప్పారు. పార్టీ ఫిరాయింపు అని తెలుసు , సుప్రీం కోర్టు తీర్పులు అవగాహన ఉండి కూడా రాజీనామా చేయడం లేదని తెలిపారు. శ్రీహరికి దమ్ముంటే రాజీనామా చేసి గెలవాలని సవాల్ చేశారు. కేసీఆర్ 8వేల కోట్ల నిధులు ఇచ్చారని శ్రీహరి చెప్పాడని, ఘన్ పూర్ కు 100 పడకల ఆసుప్రతి , డిగ్రీ కాలేజి కోసం కృషి చేసింది బీఆర్ఎస్ పార్టీ అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యేలు తాడికొండ రాజయ్య, నన్నపునేని నరేందర్ లు మాట్లాడారు.

# పంట నష్టపరిహారం చెల్లిస్తాం



### ఇండ్ల నిర్వాసితులకు ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తాం

### బాధిత రైతులకు మంత్రి సీతక్క భరోసా

### పంట నష్ట బాధితులకు తాత్కాలిక పరిహారం అందజేసిన మంత్రి సీతక్క

గోవిందరావుపేట, ఏప్రిల్ 12 (మేజర్ న్యూస్ సూర్య): వడగళ్ల వాన, అకాల వర్షం కారణంగా పలు రకాల పంటలను కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, వర్షాల కారణంగా ఇండ్లు కూలిపోయిన నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ – శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి సీతక్క అన్నారు. శనివారం గోవిందరావుపేట మండలం దుంపెల్లిగూడెం గ్రామంలో కలెక్టర్ దివాకర్ టిఎస్, గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్ లతో రైతులు, వర్ష బాధిత కుటుంబాలతో సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల పలు మండలాల్లో అకాల వర్షం కారణంగా నోటి కాడికి వచ్చిన పంట దెబ్బ తినడం బాధాకరమని, ఇదే సందర్భంలో పలు రకాల ఇండ్లు కూలిపోవడం జరిగిందని అన్నారు. వర్షం అనంతరం జిల్లా యంత్రాంగం నష్టపోయిన పంట వివరాలు సేకరణ, కూలిపోయిన ఇండ్ల వివరాల సేకరణలో నిమగ్నమైందని పూర్తి వివరాల సేకరణ అనంతరం నష్టపరిహారం అందించడం జరుగుతుందని తెలిపారు.



రైతులకు, బాధిత కుటుంబాలకు భరోసా ఇవ్వడానికే ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రభుత్వ నుండి పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటానని సీతక్క హామీ ఇచ్చారు. అనంతరం బాధిత కుటుంబాలకు తక్షణసాయంగా వంట సామాగ్రితో పాటు 2 వేల 5 వందల రూపాయల నగదు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో ఆర్డిఓ వెంకటేష్, మండల అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## క్రీడలకు పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం

### ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 12, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తుందని హనుమకొండ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య లు అన్నారు. శనివారం హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య, వైద్యంతో పాటు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు వారు తెలిపారు. ఈ క్రమంలోనే హనుమకొండ పట్టణాన్ని స్పోర్ట్స్ హబ్ గా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రూ. 41 లక్షలతో జేఎన్ఎస్ స్విమ్మింగ్ పూల్ , రూ.68 లక్షలతో జేఎన్ ఎస్ ఇండోర్ బ్యాడ్మింటన్ స్టేడియం, రూ. 34 లక్షలతో జిమ్నాస్టిక్ ఇండోర్ స్టేడియం రెనోవేషణ్ పనులతో పాటు రూ. కోటితో అథ్లెటిక్స్ వాకింగ్ ట్రాక్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే హ్యాండ్ బాల్ కోర్ట్ నుంచి వాలీబాల్ కోర్టు వరకు బస్టాండ్ రోడ్ లో అధునాతనమైన షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పీ. ప్రావీణ్య, మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, హనుమకొండ, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి గుగులోతు అశోక్ కుమార్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణంపై కుడా అధికారులతో పలు విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ వేముల శ్రీనివాస్, అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వరద రాజేశ్వరరావు, హ్యాండ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి పవన్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి డాక్టర్ రమేష్ రెడ్డి, స్విమ్మింగ్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి స్వామి చరణ్, క్రీడా సంఘాల బాధ్యులు, కోచ్ లు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పక్షపాతి రాష్ట్ర ప్రజా ప్రభుత్వం

### సన్న వడ్లకు ఎంఎస్పితో పాటు 500 బోనస్ ఇస్తున్న ప్రభుత్వం

### దేశంలోనే మొదటిసారి సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదే

### రైతులు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు

### కలెక్టర్ సత్య శారదతో కలసి ఇల్లంద ఐ.కే.పీ వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

వర్ధన్నపేట, ఏప్రిల్ 12, మేజర్ న్యూస్ సూర్య: రైతులు క్షేమంగా ఉండాలి, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు 500రూపాయల బోనస్ అందిస్తుందని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.వర్ధన్నపేట మండల పరిధిలోని ఇల్లంద





వ్యవసాయ మార్కెట్ నందు ఐ.కే.పీ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద , అదనపు కలెక్టర్ శ్రీమతి సంధ్యారాణిలతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు≈ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూరైతులకు రైతు భరోసా అందిస్తూ సన్న వడ్లకు మార్కెట్ ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందిస్తున్న దేశంలోనే ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని తెలిపారు. రైతులకు నష్టం కలగకుండా, కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు చూసుకోవాలని అన్నారు. రెండు రకాల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి దొడ్డు రకం, సన్న రకం వడ్లను వేరు వేరుగా కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం అమ్మిన రైతులకు రెండు, మూడు రోజులలో డబ్బులు జమ చేసేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే తెల్ల రేషన్ కార్డుదారులకు రేషన్ షాప్ ల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తుందని,



ఇందులో భాగంగానే సన్న వడ్లకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. వర్ధన్నపేట నియోజకవర్గం లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళల ద్వారా నిర్వహించాలానే ఐ.కే.పీలకు కొనుగోలు కేంద్రాలను కేటాయించినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకోవలని సూచించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వేసవి నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. చల్లని తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, నీడ ఉండెలా చూసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన గన్నీ బ్యాగులు, టార్పాలిన్ సంచులు, ప్యాడిక్లీనర్, తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు అందు బాటులో పెట్టుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల లో త్రి ఫేస్ కరెంట్ తప్పని సరిగా ఉండాలని తెలిపారు. మాయిశ్చరైజ్ శాతాన్ని 17 కు తగ్గ కుండా చూసుకోవాలని, కొనుగోలు కేంద్రాల్లో సన్న రకం దొడ్డు రకం వేరు వేరుగా రెండు బ్యానర్స్ ఏర్పాటు చేసిసేకరించాలని సూచించారు. కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, డిఆర్డీఓ కౌసల్యాదేవి, డిఎం సివిల్ సప్లైస్ సంధ్యారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లిగోరి మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతా

భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు

రూ.1.25 కోట్లతో మండలంలో

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

చిన్నకోడెపాకలో జీపీ బిల్డింగ్, పల్లె దవాఖానా ప్రారంభం

కొత్తపల్లిగోరిలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని గ్రామస్తులతో కలిసి ప్రతిజ్ఞ







కొత్తపల్లిగోరి(రేగొండ), ఏప్రిల్ 12, మేజర్ న్యూస్ (సూర్య) : భూపాలపల్లి నియోజకవర్గంలోని కొత్తపల్లిగోరి నూతన మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి, నియోజకవర్గంలోనే ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం భూపాలపల్లి నియోజకవర్గం కొత్తపల్లిగోరి మండలంలోని దామరంచపల్లి, చిన్నకోడెపాక, విజ్జయ్యపల్లి, కొత్తపల్లిగోరి, నిజాంపల్లి గ్రామాలల్లో ఎమ్మెల్యే జీఎస్సార్ పర్యటించారు. రూ.1.25 కోట్లతో ఆయా గ్రామాలల్లో సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు స్థానిక కాంగ్రెస్ నేతలు, వివిధ శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. చిన్నకోడెపాక గ్రామంలో రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించి, రూ.20 లక్షలతో నిర్మించిన పల్లె దవాఖానాను కూడా ప్రారంభించారు. అనంతరం కొత్తపల్లిగోరి మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ నుండి మజీద్ వరకు రేగొండ ఉమ్మడి మండల అధ్యక్షుడు నర్సయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. పాదయాత్ర అనంతరం మజీద్ సెంటర్ లో బాపూజీ, అంబేద్కర్, రాజ్యాంగ పీఠిక చిత్రపటాలకు ఎమ్మెల్యే పూల మాల వేశారు. అనంతరం అక్కడున్న ప్రజలతో రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని ఎమ్మెల్యే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో నూతనంగా ఏర్పాటైన కొత్తపల్లిగోరి మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా రోజుకు సుమారు పద్దెనిమిది గంటల పాటు పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా, ప్రజల ఆరోగ్యమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే అన్నారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంతాల్లో సరైన మౌలిక, వైద్య సదుపాయాలు లేక గ్రామీణ ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడ్డారని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్ర ప్రజల ఆరోగ్యం, అభివృద్ధి, సంక్షేమం కోసం రాష్ట్రంలో మరిన్ని పల్లె దవాఖానాలు నిర్మించేందుకు సీఎం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. మన రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. గ్రామ, మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. గాంధీ, అంబేద్కర్ ఆశయాలను, సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. ఈ యాత్రలో ఎమ్మెల్యే వెంట జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు సూరం వీరేందర్, పిఎసిఎస్ చైర్మన్ విజ్జన్ రావు, ఎన్ఎస్ఆర్ అధినేత సంపత్ రావు, ఎంపిడివో వెంకటేశ్వరరావు పలువురు జిల్లా,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

---

## గృహాలు సేకరించేంత వరకు పనులు కొనసాగనివ్వం

ఓసిపి పనులు అడ్డుకున్న భూ నిర్వాసితులు



మల్హర్, ఏప్రిల్ 12 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచర్ల లోని టిజి జెన్కో ఓసిపి బ్లాక్ 1 కు 500 మీటర్ల డేంజర్ జోన్ లో ఉన్న ఇండ్ల పక్కన ఓసిపి అధికారులు మట్టి డంపింగ్ పనులు చేపట్టడంతో గమనించిన భూ నిర్వాసితులు ఓసిపి డంపుయార్డు పనులను తీవ్రంగా అడ్డుకున్నారు. భారీ యంత్రాలను, జేసిబి లను తరలించేంత వరకు ఆందోళన చేపట్టారు. చేసేదేం లేక ఓసిపి అధికారులు వెనుదిరిగారు. తమ ఇండ్లకు పరిహారం, పునరావాసం ఇచ్చి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జిల్లా అధికారులను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఓసిపి బాంబు బ్లాస్టింగ్ వల్ల తమ గృహాల గోడలు బీటలు వారి కూలుతున్నాయని, ఓసిపి నుంచి వెలువడే దుమ్ము ధూళి కారణంగా అనేక వ్యాధుల బారిన పడి ఆర్థికంగా నష్టపోతున్నామని తక్షణమే తమ సమస్యలు పరిష్కరించాలని భూ నిర్వాసితులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## బిఆర్ఎస్ మహాసభకు పోలీసుల అనుమతి

సభ సజావుగా జరిగేందుకు సహకరిస్తామన్న ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీ ఆర్ ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్

హనుమకొండ ,ఏప్రిల్ 12, మేజర్ న్యూస్ సూర్య: బి ఆర్ ఎస్ 25 వసంతాల రజతోత్సవ మహాసభకు పోలీసులు అనుమతి ఇచ్చినట్లు మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ తెలిపారు. షరతులతో కూడిన అనుమతులు ఇస్తూ పర్మిషన్ ప్రొసీడింగ్ ను కాజీపేట డివిజన్ పోలీసులు అందజేసినట్లు వినయ్ భాస్కర్ తెలిపారు.

## పీ.హెచ్.సీ లో గర్భిణీ స్త్రీలు డెలివరీ అయ్యేవిధంగా చూడాలి

స్టేట్ డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ : బి.రవీంద్ర నాయక్

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ



రేగొండ,ఏప్రిల్ 12,మేజర్ న్యూస్ (సూర్య) : స్థానిక పీహెచ్సీ లో గర్భిణీ స్త్రీలు డెలివరీ అయ్యేవిధంగా చూడాలని స్టేట్ డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డాక్టర్.బి .రవీంద్ర నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని స్థానిక పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్.హిమబిందు ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మధుసూదన్ తో కలిసి రవీంద్ర నాయక్ సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గర్భిణీ స్త్రీలకు క్రమం తప్పకుండా పరీక్షలు చేయించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గర్భిణీ స్త్రీలు డెలివరీ అయ్యే విధంగా చూడాలని అన్నారు. కుష్టు, టీబీ వ్యాధి గ్రస్తులను ముందే గుర్తించి సకాలంలో చికిత్స అందించాలని సూచించారు. జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం ద్వారా శిశువులందరికి వ్యాక్సిన్ లను వేయాలని ఆదేశించారు. అంతకుముందు పీహెచ్సీ లోని ఫార్మసీ, ల్యాబ్, డెలివరీ రూమ్ అన్ని విభాగాల తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డా.మధుసూదన్, పీఓ డా.శ్రీదేవి, డీపీఓ చిరంజీవి, స్థానిక పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్.హిమబిందు, హెల్త్ సూపర్వైజర్లు సుధా, వినోదలక్ష్మీ, రాజేందర్, రాము, ఫార్మాసిస్ట్ సులక్షణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పౌష్టిక ఆహారంతోనే ఆరోగ్యం



కాటారం, ఏప్రిల్ 12, మేజర్ సూర్య న్యూస్: ప్రతి ఒక్కరూ పౌష్టిక ఆహారం తీసుకున్నప్పుడే ఆరోగ్యంగా ఉంటారని అంగన్వాడీ టీచర్ కారంగుల శ్రీలత పేర్కొన్నారు.శనివారం మండలంలోని ధన్వాడ అంగన్వాడీ కేంద్రంలో పోషన్ పక్వాడా పక్షోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గర్భిణీలు, బాలింతలకు, చిన్నారులను భరువులు తీసి ఆరోగ్యంగా ఉండాలంటే తీసుకోవాల్సిన జాగ్రత్తలను అవగాహన కల్పించారు. మంచి పౌష్టికాహారం తీసుకోవడం వల్ల చిన్నారులు, బాలింతలు, గర్భిణీలు ఆరోగ్యంగా ఉంటారని, ఆరోగ్యమే మహా భాగ్యమని వివరించారు. ఆరోగ్యంగా ఉండాలంటే ఎలాంటి ఆహారం తీసుకోవాలో అవగాహన కల్పించారు. అలాగే చేతులు శుభ్రం చేసుకోవడంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ తిత్తుల రజిత, ఏఎన్ఎం, ఆశా రజిత, లబ్దిదారులు, బాలింతలు, గర్భిణీలు పాల్గొన్నారు.

# పూలే, అంబేద్కర్ స్పూర్తితో కులవివక్షపై ప్రతిఘటన పోరాటాలు

## కేవీపీఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి అరూరి కుమార్




నర్సంపేట, ఏప్రిల్ 12, మేజర్ న్యూస్ (సూర్య):ఆధునిక యుగంలో కూడా గ్రామాలలో కులవివక్ష అంటరానితనం ప్రత్యక్షంగా, పట్టణాల్లో పరోక్షంగా కొనసాగుతుందని కులవివక్ష పై ఏప్రిల్ నెలలో జరుగు ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని కేవీపీఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి అరురి కుమార్ పిలుపునిచ్చారు. శనివారం రోజున నర్సంపేట పట్టణ స్థాయి కెవిపిఎస్ డివిజన్ అధ్యక్షుడు హనుమకొండ సంజీవ అధ్యక్షత జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కేవీపీఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి అరూరి కుమార్ పాల్గొని మాట్లాడుతూ నేటికి దళితులకు గుడి ప్రవేశం లేని గ్రామాలు, బతుకమ్మ ఆడనీయని గ్రామాలు, క్షవరం చేయకపోవడం,దసరా పండుగ సందర్భంగా జమ్మి ఆకు తెంపారని దాడి, హోటళ్ళలో రెండు గ్లాసుల పద్ధతి, పాఠశాలల్లో దళితులు మధ్యాహ్న భోజనం వంట చేస్తే విద్యార్థులు తినకపోవడం రచ్చబండ మీద కూర్చొనియ్యకపోవడం వంటి కులవివక్ష రూపాలు కొనసాగున్నాయని అన్నారు. పట్టణాల్లో దళితులకు ఇల్లు అద్దెకు ఇవ్వడం లేదన్నారు ఇంకా అనేక రూపాల్లో కుల వివక్ష అంటరానితనం కొనసాగుతుందన్నారు వీటన్నిటిని పారద్రోలటానికి ఉన్న చట్టాలు జీవోలు రాజ్యాంగబద్ధమైన హక్కులను పాలకవర్గాలు అమలు చేయడంలేదనీ ఆరోపించారు . ఈ వివక్ష పై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలు నిర్మించాలన్నారు. ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా కేవీపీఎస్ ప్రకటించి పూలే అంబేద్కర్ జన జాతరలు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు. కుల వివక్ష అంటరానితనం ఎక్కడ కొనసాగితే అక్కడ ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటం ద్వారా కులవివక్ష అంటరానితనాన్ని సమూలంగా నిర్మూలనకు కేవీపీఎస్ సన్నద్ధం అవుతుందన్నారు. కులవివక్ష అంటరానితనం కుల దురహంకారహత్యలు సాంఘిక బహిష్కరణలు జోగిని వ్యవస్థ ఇలాంటి వాటిని పారద్రోలటానికి ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు, రాజ్యాంగ హక్కులు, చట్టాలు అమలుకోసం ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు.సామాజిక ఉద్యమ ప్రతిఘటన పోరాటాలను సామూహికంగా పౌర సమాజం కూడా బలపరచాలని ఆయన కోరారు. క్షేత్రస్థాయిలో గ్రామీణ కుల వివక్ష పై సర్వే నిర్వహిస్తామని అంబేద్కర్ జయంతి సభలు నిర్వహించి ఏప్రిల్ 15 నుండి 30 వరకు ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలు నిర్మిస్తామన్నారు 1955 పౌర హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారంగా ప్రతి నెల చివరి రోజున పౌర హక్కుల పరిరక్షణ దినం నిర్వహిస్తూ కులయివక్షకు వ్యతిరేకంగా ప్రజల్ని చైతన్యవంతులు చేయాలన్నారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారసుల ప్రకారంగా ప్రతి వారం చివరి రోజున పులియోక్షపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు కుల వివక్ష నిర్మూలనకు కృషి చేయాలని , కుల వివక్ష పై ప్రతిఘటన పోరాటాల్లో అన్ని రాజకీయ పార్టీలు సంఘాలు వ్యక్తులు శక్తులు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ నర్సంపేట పట్టణ కార్యదర్శి మొలుగూరి రాజు , అధ్యక్షులు సింగారపు బాబు, కమిటీ సభ్యులు జన్ను రమేష్ , ధార మహేందర్, మహేష్, ప్రశాంత్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో కాడెద్దు మృతి

### జమస్తాపురం, రూప తండాలో ఘటన

### విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే తన కొంప ముంచిందని బోరున విలపించిన రైతు కుటుంబం



తొర్రూరు, ఏప్రిల్ 12 మేజర్ న్యూస్ (సూర్య) : విద్యుత్ అధికారుల నిర్లక్ష్య మూలంగా, విద్యుదాఘాతంతో ఎద్దు మృతి చెందిన ఘటన మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని జమస్థాపురం, రూప తండా లో జరిగింది. రైతు భూక్య రవి తెలిపిన వివరాల ప్రకారం శనివారం తన పొలం వద్ద ఎద్దులను మేత మేపుతుండగా పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్దకు ఒక ఎద్దు వెళ్లగానే విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి మృతి చెందిందని రైతు తెలిపారు. తన వ్యవసాయ పనులకు ప్రధాన ఆధారమైన ఎద్దు మృతి తో కుటుంబం ఆర్థికంగా నష్టపోయిందని వారు కన్నేరుమున్నీరు గా విలపించారు. విద్యుత్ అధికారులకు పలుమార్లు, కరెంటు వైర్లు, తొలగించాలని చెప్పినా కూడా పట్టించుకోకపోవడంతో, ఎద్దు మృతి చెందిందని, బాధిత రైతులు ఆరోపించారు. కావున జిల్లా ఉన్నత అధికారులు విద్యుత్ అధికారుల తీరిపై విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకొని, తన కుటుంబానికి ఆర్థిక సాయం అందజేషి ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ప్రయాణికుడు మరిచిపోయిన బ్యాగును,తిరిగి అప్పగించిన ఆర్టీసీ సిబ్బంది




తొర్రూర్ ఏప్రిల్ 12 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూరు బస్టాండ్ నుండి ఖమ్మం వెళ్లే ఆర్టీసీ బస్సులో, అమ్మపురం గ్రామానికి చెందిన వ్యక్తి ఖమ్మంకు, వెళ్ళు సమయంలో, ఖమ్మం బస్టాండ్ లో దిగిన అనంతరం ప్రయాణికుడు తన వెంట తెచ్చుకున్న బ్యాగును మరిచిపోయాడు, దీనిని గమనించిన ఆర్టీసీ కండక్టర్, నాగజ్యోతి డ్రైవర్ విజయ్ కుమార్ లు బ్యాగును, తెరిచి చూడగా, దానిలో 15 వేల నగదు , అతని బట్టలు, ఉండడంతో,మానవత దృక్పథంతో, ఆ బ్యాగును వారి వద్ద భద్రపరచుకొని, తిరిగి తొర్రూర్ బస్టాండ్ కు రాగానే, , బ్యాగు విడిచి వెళ్లిన ప్రయాణికున్ని పిలిపించి స్టేషన్ మేనేజర్ మల్లికార్జున్ కంట్రోలర్ రమేష్ సమక్షంలో, అతనికి అప్పగించడం జరిగింది. బ్యాగును భద్రపరిచి అప్పగించి, నిజాయితీని చాటుకున్న కండక్టర్, డ్రైవర్ ను ఆర్టీసీ యాజమాన్యం బస్టాండ్ లో ఉన్న ప్రయాణికులు అభినందించారు.

# లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్రను విజయవంతం చేయాలి

## చిట్యాల శ్రీనివాస్



కాటారం, ఏప్రిల్ 12, మేజర్ సూర్య న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీల రాజ్యాధికార సాధన, జేఏసీ, ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణలోని బీసీ, ఎస్టీ, ఎస్సీ రాజ్య స్థాపనకు, ప్రజా సమస్యల పరిష్కారం కొరకు డాక్టర్ విశారాదన్ మహరాజ్ ఏప్రిల్ 14న ఆదిలాబాద్ జిల్లాలో నిర్వహించే లక్ష కిలోమీటర్ల రథయాత్రను జయప్రదం చేయాలని ధర్మ సమాజ్ పార్టీ మంథని నియోజకవర్గ అభ్యర్థి చిట్యాల శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో లక్ష కిలోమీటర్ల మాభూమి రథయాత్ర కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఎస్సీ ఎస్టీ రాజ్యస్థాపనకు డాక్టర్ విశారదన్ మహారాజ్ తలపెట్టిన కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కోరళ్ళ శ్యామ్, మండల కార్యదర్శి బొల్లి సురేష్, మంతెన రవీందర్, శ్రీకాంత్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణకే పాదయాత్రలు



కాటారం, ఏప్రిల్ 12, మేజర్ సూర్య న్యూస్: రాజ్యాంగాన్ని పరిరక్షించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అభియన్ పాదయాత్రలు నిర్వహించినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ లో భాగంగా శనివారం మండలంలోని దామరకుంట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. భారత రాజ్యాంగాన్ని రక్షించాలని నినాదాలు చేశారు. గ్రామస్తులకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సారథ్యంలో రచించబడిన భారత రాజ్యాంగం ద్వారా ప్రజలకు అందుతున్న హక్కుల బాధ్యతలు గిరిజన, దళితుల, బడుగు బలహీన వర్గాలకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులను వివరించారు.. ఈ కార్యక్రమంలో చిర్ల తిరుపతి రెడ్డి, కామిడీ వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ మంతెన రాజనర్సు, మాజీ సర్పంచులు అయిలినేని నవీన్ రావు, అంగజాల అశోక్ కుమార్, కోడి రవికుమార్, మాజీ ఎంపిటిసి మారగోని శంకర్ గౌడ్, అరిగెల వెంకటరాజం గౌడ్, కొట్టే ప్రభాకర్, చీమల రాజు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గద్దల రమేష్, శకుంతల, మాజీ ఉపసర్పంచ్ ఆకుల చంద్రశేఖర్, ముద్దం బాపు యాదవ్ పాల్గొన్నారు.

# మొక్కజొన్న పంట దగ్ధం..రూ.2లక్షల నష్టం



గీసుగొండ ఏప్రిల్ 12 మేజర్ న్యూస్ (సూర్య)గ్రేటర్ వరంగల్ మహా నగర పాలక సంస్థ 16వ డివిజన్ ధర్మారం గ్రామానికి చెందిన గోదాసి రమేష్ రైతు 2 ఎకరాల భూమిలో మొక్క జొన్న పంట వేశారు.నిన్న సాయంత్రం 4 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు పంటకు నిప్పు అంటించడంతో పంట చేతికి వచ్చే సమయంలో మొక్కజొన్న పంట పూర్తిగా దగ్ధమైందని,పంట చేనులో వేసిన డ్రిప్రిగేషన్ కూడా కాలి బూడిద అయ్యిందని కన్నీటి పర్యంతమయ్యారు. రెండు లక్షల వరకు పంట నష్టం జరిగిందని,ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతు గోదాసి రమేష్- మాధవి దంపతులు కోరారు.

# ఇచ్చిన హామీలను విడతల వారిగా అమలు చేస్తున్నాం



**పేదల అభిప్రాయం మేరకే పలు పథకాల అమలు**

**గోదావరి జలాలతో లక్నవరం చెరువులో నిత్యం నీరు ఉండేలా చర్యలు**

**33 కోట్ల రూపాయలతో చేపట్టిన రోడ్ల పనులకు ప్రారంభోత్సవం చేసిన మంత్రి సీతక్క**

ములుగు సూర్య ప్రతినిధి ఏప్రిల్ 12 (మేజర్ న్యూస్): ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు తాను ములుగు నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను విడతల వారీగా అమలు చేస్తున్నామని, రాష్ట్రంలోని పేద ప్రజల అభిప్రాయం మేరకే ప్రజా ప్రభుత్వం పలు పథకాలనుప్రవేశ పెడుతున్నదని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళ- శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి సీతక్క అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ తో కలిసి మండలంలోని జంగాలపల్లి గ్రామం నుండి జగ్గన్న గూడెం గ్రామం వరకు 33 కోట్ల రూపాయలతో చేపట్టిన అంతర్గత సిసి రోడ్డు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా రాయిని గూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అనేక సంవత్సరాలుగా లోతట్టు ఏజెన్సీ గ్రామాల ప్రజలు రోడ్డు సౌకర్యం కల్పించాలని పాలకులకు మొర పెట్టుకున్నప్పటికీ గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని, గ్రామాలలో రోడ్లు పనులే కాకుండా జంగాలపల్లి గ్రామం నుండి జగ్గనగూడెం గ్రామం వరకు చేపట్టిన ప్రధాన రోడ్డు పనులు చివరి దశలో ఉన్నాయని అన్నారు. జగ్గన్నగూడెం గ్రామం వద్ద గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం లో లోవల్ బ్రిడ్జి నిర్మించింది అని అయినప్పటికీ ఏజెన్సీ గ్రామాల ప్రజల ఇబ్బందులను గుర్తించి ఐదు కోట్ల రూపాయలతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ఏజెన్సీ గ్రామాల ప్రజలు రెండు పంటలు పండించుకోవడానికి కాల్వల ద్వారా గోదావరి జలాలను తరలించడం జరుగుతుందని, లక్నవరం సరస్సులో నిత్యం నీరు నిల్వ ఉండే విధంగా స్టోర్ చేయడం జరుగుతుందని వివరించారు. ఏజెన్సీ గ్రామాలలోని ప్రజలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వారం లోగా చేపట్టడం జరుగుతుందని, లబ్ధిదారుల ఎంపిక పక్రియను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వెనుకబడిన ప్రజల కలలు నెరవేర్చడమే లక్ష్యంగా ముందుకు పోతున్నానని, రానున్న రోజులలో ములుగు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు ఎమ్మార్వో విజయ భాస్కర్, పంచాయతీరాజ్ ఇఇ అజయ్ కుమార్, ఆయా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.





## ప్రజల ప్రేమనే నా ఆస్తి

జనగామ అర్బన్, ఏప్రిల్ 12, మేజర్ న్యూస్, ప్రజల ప్రేమనే నా అస్తి అని స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శనివారం జనగామ జిల్లా కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కడియం శ్రీహరి మాట్లాడుతూ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆరోపణలు, విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. పదే పదే పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి అంటున్నారని ప్రస్తుతం పార్టీ ఫిరాయింపుల విషయం కోర్టులో ఉందన్నారు. సుప్రీం కోర్టు తీర్పు కు కట్టుబడి ఉంటాను అని చెప్పారు. 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో 36 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారి బీఆర్ఎస్ లో చేరారని చెప్పారు. ఈ విషయం పల్లా రాజేశ్వర్ రెడ్డి కి తెలియదా అని ప్రశ్నించారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిందే బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. మీకు ఒక చట్టం వేరే వాళ్లకు ఒక చట్టమా అన్నారు. పార్టీ ఫిరాయింపులపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ పార్టీకి లేదని తెలిపారు. డాక్టర్ కడియం కావ్య కు బీ ఫామ్ ఇచ్చి ఎన్నికల ఖర్చుకు నిధులు ఇచ్చామని అంటున్నారని ఇది నిజమని నిరూపిస్తే మా పదవులకు రాజీనామా చేయడానికి మేమ సిద్ధమన్నారు. నిరూపించలేకపోతే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేవునూర్ అటవీ భూములలో ఒక గుంట భూమి కబ్జా చేసిన , నా రాజకీయ జీవితంలో ఒక ఎకరం బినామీ పేరుతో పట్టా చేయించినట్లు నిరూపిస్తే నీ ఇంట్లో గులాం గిరి చేస్తానన్నారు. లేకపోతే నువ్వు నా ఇంట్లో పల్లా గులాం గిరి చేయాలన్నారు. తెలంగాణ చీము నెత్తురు ఉంటే నా సవాల్ ను స్వీకరించాలన్నారు. నా తల్లి పై పోస్టులు పెడుతున్నారని, నీకు తల్లి ఉంది కదా కన్న తల్లి పై గౌరవం లేని వెధవలన్నారు. అనుచిత పోస్టులు పెడితే ఎవ్వరిని వదిలి పెట్టానని తెలిపారు. కడియం శ్రీహరి పేరు దగ్గర పల్లా రాజేశ్వర్ రెడ్డి పేరు పెట్టుకొని చదువుకో అప్పుడు తెలుస్తుందని కడియం శ్రీహరి అన్నారు. పల్లా అధికారాన్ని అడ్డం పట్టుకొని అడ్డగోలుగా సంపాదించుకున్నాడని దమ్ముంటే అభివృద్ధిలో పోటీ పడాలని సవాల్ చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

# బాల్యవివాహాల నిర్మూలనకు చర్యలు చేపట్టండి

**అంగన్వాడి కేంద్రాలు దేశంలోనే నంబర్ వన్ గా ఉండేందుకు కృషి చేయాలి**

**ఉమ్మడి వరంగల్ జిల్లా సంక్షేమ శాఖ అధికారులు సిడిపివోలతో సమావేశం లో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క**

హనుమకొండ సూర్య ప్రతినిధి: బాల్య వివాహాల నిర్మూలనకు జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, సిడిపివోలు పటిష్టమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో రాష్ట్ర మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, రాష్ట్ర మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ కమిషనర్ కాంతి వెస్లీ లతో కలిసి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని జిల్లా సంక్షేమ అధికారులు, సీడీపీవోలు, ఇతర అధికారులతో మహిళా, శిశు సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు, తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ ములుగు జిల్లాలో మారుమూల గ్రామమైన రాయినిగూడెంలో పోషన్ పక్వాడ కార్యక్రమాన్ని అనితా రామ చంద్రన్, కాంతి వెస్లీ లతో కలిసి ప్రారంభించిన్నట్లు పేర్కొన్నారు . బాల్య వివాహాలు జరగకుండా చూడడమే అందరి లక్ష్యం కావాలన్నారు. బాల్య వివాహాలను నిర్మూలించేందుకు అంగన్వాడీ కార్యకర్తలు గ్రామాలలో అవగాహన కల్పించాలన్నారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లలు వయసుకు తగినట్లుగా సరైన బరువు, ఎత్తు ఉంటున్నారా లేదా అంగన్వాడి కార్యకర్తలు చూడాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో అందిస్తున్నటువంటి ఆహారాన్ని ఇష్టంగా తింటున్నారా లేదా అనే విషయాన్ని గమనించాలని పేర్కొన్నారు. బాల మృతాన్ని పిల్లలు ఇష్టంగా తినడం లేదనే విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. చిన్నారులు ఇష్టంగా తినే ఆహారంపై దృష్టి పెట్టాలన్నారు. చిన్నారులు ఇష్టంగా తినే ఆహారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి సిడిపిఓలు, అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలతో సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు . అంగన్వాడి కేంద్రాల ద్వారా పిల్లల్లో ఎదుగుదల ఉండేలా చూసుకోవాలని, చిన్నారుల సంఖ్యను పెంచేలా చర్యలు చేపట్టాలన్నారు. అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని మళ్లీ వచ్చే ఏడాది కూడా నిర్వహిస్తామని అన్నారు. కొత్తగూడలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించగా ఆ కేంద్రాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రాలను సందర్శించాలని గ్రామస్తులు, మహిళా సంఘాలు, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలను ఆహ్వానించాలన్నారు. అంగన్వాడి కేంద్రాలను సందర్శించినప్పుడే గ్రామస్తులందరికీ అక్కడ సదుపాయాల గురించి తెలుస్తుందన్నారు. అంగన్వాడి కేంద్రాల వద్దకు వచ్చే బాలింతలు, గర్భిణీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకునే విధంగా ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించాలన్నారు . అంగన్వాడి కేంద్రాలలో కచ్చితంగా తాగునీరు, టాయిలెట్స్, విద్యుత్ సదుపాయాలు ఉండాలన్నారు. ఈ మూడు సదుపాయాలు లేని అంగన్వాడి కేంద్రాలను గుర్తించి వీలైనంత త్వరగా వాటిని కల్పించాలని అధికారులకు సూచించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో అంగన్వాడీ కార్యకర్తల పనితీరు బాగుందని అన్నారు. దేశంలోనే మన అంగన్వాడి కేంద్రాలు, చిన్నారులు నెంబర్ వన్ అనే విధంగా పనిచేయాలన్నారు. పేదవాళ్లే అంగన్వాడి కేంద్రాలకు వస్తున్నారని అన్నారు. వాళ్లకు మంచి పౌష్టిక ఆహారాన్ని అందించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు ఆటలు పాటల ద్వారా విద్యాబుద్ధులు అందించాలన్నారు. సమ్మర్ హాలిడేస్ విషయమై కూడా చర్చిస్తున్నట్లు తెలిపారు. పిల్లల్లో వైకల్య సమస్యలు ఉన్నాయా లేదా తెలుసుకునేందుకు క్లినికలుగా వైద్యుల ద్వారా గుర్తించే విధంగా తోడ్పాటు అందించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో తాగునీరు, టాయిలెట్స్, తదితర అన్ని సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలన్నారు. సౌకర్యాలు లేని చోట్లా ఆరు నెలల్లో పూర్తి చేయాలన్నారు. 2025-26సంవత్సరానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల గురించి సీడీపీవోలు, జిల్లా సంక్షేమ అధికారులు సమీక్ష చేసి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్కను శాలువాలతో ఘనంగా సన్మానించారు. సమావేశంలో రాష్ట్ర దివ్యాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ శైలజ, వరంగల్ ఉమ్మడి జిల్లా సంక్షేమ అధికారులు, సిడిపివోలు పాల్గొన్నారు.





# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని విజయవంతం చేయండి

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు అరకొండ రాజయ్య



టేకుమట్ల ఏప్రిల్ 12 మేజర్ న్యూస్ సూర్య : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువ సంఘం మండల అధ్యక్షులు అరకొండ రాజయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 14వ తేదీన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, ఇట్టి కార్యక్రమానికి మండలం లోని విద్యావేత్తలు,మేధావులు, అంబేద్కర్ వాదులు, దళిత సంఘాల నాయకులు, విద్యార్థి యువజన సంఘాల నాయకులు, ఆయా ప్రజా సంఘాల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఆయా రాజకీయ పార్టీల నాయకులు సకాలంలో హాజరై డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు అరకొండ రాజయ్య తెలిపారు.

# అనుమానాస్పద రీతిలో వ్యక్తి ఆత్మహత్య

### ఎస్ఐ రమేష్ బాబు



నెల్లికుదురు ఏప్రిల్ 12 మేజర్ న్యూస్(సూర్య) : మండలంలోని నరసింహుల గూడెం గ్రామం లో నేషనల్ హైవే క్యాంప్ వద్ద కూలిపనిచేస్తున్న మన్ జిత్ కుమార్(22) అనుమానాస్పద రీతిలో ఆత్మహత్య చేసుకున్నసంఘటన చోటుచేసుకుంది. శనివారం ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం బీహార్ కు చెందిన కొంతమందివ్యక్తులు నేషనల్ హైవే క్యాంపు వద్ద కూలి పనికోసం వచ్చారని,మన్ జిత్ కుమార్ ఇంటి కుటుంబ సభ్యుల నుండిఎప్పుడు ఫోన్ వచ్చినఆందోళన చెందేవాడనిఅన్నారు. ప్రతిరోజు లాగానేశుక్రవారం రాత్రి భోజనం చేసి పడుకునే సమయంలోఅందరితో కలిసి పడుకున్నాడని ఉదయం 6 గంటల సమయంలో లేచి చూసేసరికి సిమెంటు బాక్సులపైనుండి వేపచెట్టు ఎక్కి టవల్ సహాయంతోఉరి వేసుకొని ఉన్నాడనిఅతనితో పని చేస్తే తోటి కూలిశివ్ షా సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరితోటి కూలీలుతల్లిదండ్రులకు సమాచారం అందివ్వాలని,వారి అనుమతితో చర్యలు తీసుకోవాలని, అతని మరణం పై ఎటువంటి అనుమానాలు లేవని ఇచ్చిన సమాచారంతో కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

# ఎలుకుర్తి హవేలీలో షార్ట్ ఫిలిం ప్రారంభం



గీసుగొండ ఏప్రిల్ 12 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ జిల్లా గీసుగొండ మండలంలోని ఎలుకుర్తి హవేలీ గ్రామంలో శ్రీ గంగాభవాని సమేత వైద్యనాథేశ్వర ఆలయంలో వరంగల్ స్టార్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఎమోషనల్ లవ్ సిరీస్ షార్ట్ ఫిలిం ప్రారంభించారు. అనంతరం ఆలయ అర్చకులు మోహన్ శర్మ పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ స్టార్ బ్రదర్ సమర్పణ దర్శకత్వం మాడిశెట్టి రమేష్, డిఓపి వరంగల్ వాయు ప్రొడక్షన్, దేవరాజు రవీందర్రావు , వనపర్తి రాజేంద్రప్రసాద్,జూలూరి నాగరాజ్, భవాని,రమ,చొక్కం శ్రీనివాస్, గట్ల బిక్షపతి, ప్రకాష్, శంకర్, సందీప్, రాకేష్, నాయకోటి బాబు రావు, పిట్టల కృష్ణ, సిరిసే రాజేశ్వరరావు, నారాయణరెడ్డి,శ్రీనివాస్,వేణు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్ న్యూస్ ఛానల్ పై చర్యలు తీసుకోవాలి




రాయపర్తి, ఏప్రిల్ 12(మేజర్ న్యూస్ సూర్య): నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి లపై నిరాదరణమైన తప్పుడు ప్రచారాలు చేస్తున్నా రాజ్ న్యూస్ ఛానల్ యజమాన్యం పై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదుల కంటి రవీందర్ రెడ్డి శనివారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి,ఇన్చార్జ్ ఝాన్సిరాజేందర్ రెడ్డి లపై నిరాధారణమైన తప్పుడు ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్న రాజ్ న్యూస్ ఛానల్ యాజమాన్యం పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. తప్పుడు ప్రచారాలు చేస్తున్న ఫేక్ యూట్యూబ్ ఛానల్ లతో సమాజానికి ప్రమాదమని,యూట్యూబ్ ఛానల్ యజమాన్యం ఎమ్మెల్యే యశ్విని రెడ్డి కుటుంబానికి బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు, ఇలాంటి వికృత చేష్టలు మరో మారు పునరావృతమైతే ప్రజాక్షేత్రంలో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు భూక్య సమ్మయ్య,ఆకుల సురేందర్ రావు, టి కృష్ణమాచార్యులు మాచర్ల ప్రభాకర్,గోవర్ధన్ రెడ్డి,ఎండీ అఫ్రోజ్, గారె బిక్షపతి,లెతాకుల యాదవ రెడ్డి, చిర్ర శ్రీధర్, రాజేంద్రప్రసాద్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# ఆంజనేయ స్వామి గుడి నిర్మాణానికి 2.5 లక్షల విరాళం




స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్12,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ కేంద్రంలోనిశ్రీ తిరుమలనాథ స్వామి దేవాలయ ఆవరణలో శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవాలయ నిర్మాణానికి గతంలో విద్యుత్ శాఖలో పని చేసిన స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన పిట్టల ఐలయ్య జ్ఞాపకార్థం అతని భార్య పిట్టల కోమల, కుమారులు,కోడళ్లు పిట్టల రాము అక్షిత, పిట్టల లక్ష్మణ్ దివ్య, పిట్టల రాజేందర్ సంఘవి దంపతులు రెండు లక్షల యాభై వేల రూపాయలు విరాళంగా ఇచ్చారు.ఈ 2,50,000 లు ఆలయ అర్చకులు కలకోట రామానుజ చార్యులుకు శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెల్లాకుల రామకృష్ణ, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, కుంభం నరేందర్ విమల, పుల్లంగల కుమారస్వామి రమాదేవి ,బాలబోయిన మొగిలి యాదలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ చాలీసా పారాయణం


### హనుమాన్ జయంతి సందర్భంగా మహా అన్నదానం

### పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జ్యోతి దంపతులు

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఏప్రిల్ 12 మేజర్ న్యూస్: భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూర్ నగర్ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం హనుమాన్ చాలీసా పారాయణ ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. చాలీసా పారాయణ



అనంతరం నామాల శంకరయ్య,అనిత దంపతుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, ఆలయ ధర్మకర్త గండ్ర జ్యోతి రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం సాయంత్రం ఆలయ ప్రాంగణం లో సహస్ర దీపోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి హనుమాన్ చాలీసా సహస్ర దీపోత్సవం లో పాల్గొన్నారు.





# అంబేద్కర్ అందరివాడు.!



- రాజ్యాంగంపై అవగాహన కలిగి ఉండాలి
అప్పుడే మనలో ప్రశ్నించే తత్వం ఏర్పడుతుంది
మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

బీజేపీ- కాంగ్రెస్ మాటలు నమ్మొద్దు.!

ఇప్పటికే మోసపోయాం..మళ్లీ మోసం చేయాలని చూస్తున్నారు

మంథని ఎమ్మెల్యే ఎవరో ప్రజలు గమనించాలి

షాడో ఎమ్మెల్యే పెత్తనం మితి మీరుతోంది
మాజీ ఎమ్మెల్యే మాధుకర్





కాటారం, ఏప్రిల్ 12, మేజర్ సూర్య న్యూస్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కొందరివాడు కాదు అందరివాడు అని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. కాటారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బహుజన సేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజ్యాంగ స్తూపాన్ని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, మాజీ జెడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేష్తో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ ప్రజల్లో చైతన్యం, హక్కుల గురించి అవగాహణ లేకుంటే ధైర్యం ఉండదన్నారు. ఈ క్రమంలోనే రాజ్యాంగంలోని విషయాలు ప్రజలకు తెలిస్తే మనల్ని ప్రశ్నిస్తారనే కుట్రలు దాగి ఉన్నాయన్నారు. రాజ్యాంగ నిర్మాణం జరిగి 75ఏండ్లు గడుస్తున్న రాజ్యాంగం కోసం ప్రజల్లోకి తీసుకెళ్లే పరిస్థితులు రావడం బాధాకరమన్నారు. ఇన్నేండ్లుగా పరిపాలన చేస్తున్న ప్రభుత్వాలకు రాజ్యాంగంపై చిత్తశుద్ధి లేదని, అసెంబ్లీ, పార్లమెంట్లో రాజ్యాంగం గురించి మాట్లాడటం, అవసరమైతే అర్టికల్ గురించి చెప్పడం తప్ప ప్రజల్లోకి తీసుకెళ్లాలనే ఆలోచన చేయలేదని విమర్శించారు.. ప్రజలకు రాజ్యాంగం గురించి తెలియజేయాలనే తపనతోనే అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్టు తెలిపారు. విద్యార్ధి దశలోనే రాజ్యాంగంపై అవగాహణ కల్పించాలనే ఆలోచన ప్రభుత్వాలు ఎందుకు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. ఈ క్రమంలో పాఠ్యాంశాల్లో రాజ్యాంగాన్ని చేర్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఒకవైపు పాలకులు రాజ్యాంగం పరిరక్షించాలని మాట్లాడుతూనే మరోవైపు రాజ్యాంగంపై ప్రమాణాలు చేసి అసెంబ్లీ, పార్లమెంట్, లోక్సభల్లో రాజ్యాంగానికి వ్యతిరేకంగా నిరసనలు చేయడం మాట్లడటం జరుగుతుందన్నారు. బీజేపీ నేత అమిత్షా పార్లమెంట్లో అంబేద్కర్ గురించి అవమానకరంగా మాట్లాడారని, ఇంతకంటే దురదృష్టకరం ఏముంటుందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అగ్రవర్ణాలకు మనువాద సిద్ధంతాలను నూటికి నూరు శాతం అమలు చేస్తూ ఒక్క మతం కోసమే పని చేస్తుందన్నారు. కేవలం హిందుత్వాని ఎలా పెంచాలనే ఆలోచన తప్ప విద్యావకాశాలు, వ్యవసాయ రంగాలను ఎలా కాపాడాలనే ఆలోచన చేస్తలేదని ఆయన విమర్శించారు. ఆర్థికంగా విద్యాపరంగా పేదరికరంగాల్లో 50అంశాల్లో మనం వెనుకబడిపోయామని, బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే ఈ పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. అనేక ఏండ్లు పరిపాలన చేసిన కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం అనేక అబద్దాలు ఆడుతుందన్నారు.. ఈనాడు రాష్ట్రంలో సైతం అనేక అబద్దాలు, మాయమాటలతో అధికారంలోకి వచ్చి తెలంగాణ ప్రజలను నట్టేట ముంచిందన్నారు. పుట్ట మధుకర్ మాట్లాడుతూ

రాజ్యాంగానికి తూట్లు పొడిచింది కాంగ్రెస్ పార్టీ అయితే అవమానపర్చింది బీజేపీ అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. ఆనాడు అవమానపర్చిన రెండు పార్టీలు ఈనాడు రాజ్యాంగం బుక్కు పట్టుకోకుండా అంబేద్కర్ పేరు ఎత్తకుండా ఉండలేకపోతున్నారని అన్నారు. ఈనాడు బీజేపీ పార్టీ అంబేద్కర్ జయంతి అభియాన్ అనే కార్యక్రమాన్ని చేపట్టితే జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అంటూ రాహుల్ గాంధీ యాత్రలు చేపడుతున్నట్లు తెలిపారు . అన్ని వర్గాల సంక్షేమం కోసం ఆనాడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగంలో ఏముందో తెలుసుకోకపోతే చరిత్ర సృష్టించలేమని అన్నారు. 1950లో అమలులోకి వచ్చిన రాజ్యాంగం గురించి తెలియకుండా చేసింది కాంగ్రెస్ పార్టీ అని, అంబేద్కర్ను అడుగడుగునా అవమానపర్చింది కూడా ఆ పార్టీనేనని విమర్శించారు. అదే పార్టీ ఈనాడు రాజ్యాంగం బుక్కు పట్టుకుని తిరుగుతాండ్లని ఎద్దేవా చేశారు. ఆనాడు అంబేద్కర్ అణగారిన వర్గాల గురించి ఆలోచన చేసి రాజ్యాంగం రాసి ఉండకపోతే ఈనాడు అగ్రవర్ణాలు, భూస్వాముల ముందు చెప్పులు చేతపట్టుకుని నడిచేవాళ్లమని ఆయన అన్నారు.. ప్రతిపక్ష నాయకుడిగా ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తే ఆర్టికల్ 19 బావ ప్రకటన స్వేచ్ఛను హరిస్తున్నారని, ఈ రాష్ట్రంలో ముఖ్యంగా మంథని నియోజకవర్గంలో జరుగుతోందన్నారు. మోసం చేసినోళ్లే మళ్లీ మోసం చేయాలని రాజ్యాంగం పట్టుకుని తిరుగుతాండ్లని, రాష్ట్రానికి వచ్చిన రాహుల్ గాంధీ తాము ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో మహిళలకు రూ.2500 నగదును అకౌంట్లో జమ చేశామని చెప్పారని, కానీ ఏ ఆడబిడ్డ ఖాతాలో రూపాయి జమకాలేదన్నారు. అంటే తాము ఏది చెప్పితే అది ప్రజలు నమ్ముతారని, తాము చెప్పేది అర్థం కాదనే ఆలోచన వారిలో ఉందన్నారు. రాహుల్ గాంధీ పిలుపునిచ్చిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో ఎక్కడా మంథని ఎమ్మెల్యే కనబడటం లేదని, అభిమానులు ఇచ్చిన అంబేద్కర్ చిత్రపటాన్ని బలవంతంగా పట్టుకుంటున్నారని ఆయన అన్నారు. 40ఏండ్లు ఒక్క కుటుంబానికి అధికారం ఇచ్చిన ప్రజలకు ఏం చేశామనే ఆలోచన చేయడం లేదని, ఏం చేసిండ్లో ఎమ్మెల్యే చెప్పడం లేదని ఆయన అన్నారు. మంథనిలో షాడో ఎమ్మెల్యే పరిపాలన జరుగుతుందని విమర్శించారు. అట్టడుగు వర్గాల్లో ఆలోచన, చైతన్యం తీసుకువచ్చేందుకే తమ ప్రయత్నాలు చేస్తున్నామని, ఏదైనా సాధించాలనే తపన, ఆలోచన లేకపోతే ఈ జన్మ వృధా అనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. ఈ క్రమంలోనే అంబేద్కర్ విగ్రహాల ఆవిష్కరణలు, రాజ్యాంగ స్థూపాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు. మహనీయుల మాసం సందర్భంగా దీక్ష చేపట్టిన ప్రతి ఒక్కరు గడపగడపకు వెళ్లి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చే బాధ్యత తీసుకోవాలన్నారు. భవిష్యత్ తరాల కోసమే తమ ఆలోచన ఉంటుందని, మహనీయుల చరిత్రను చాటి చెప్పి చైతన్యం తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. జర్నలిస్టులకు భారత రాజ్యాంగం పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శంకర్ లాల్, జక్కు రాకేష్, గీతా బాయ్, రత్న సౌజన్య రెడ్డి, మాజీ ఎంపిటిసిలు తోట జనార్ధన్, బండం రాజమణి, రాజిరెడ్డి .పంతకాని సడవలి, బిఆర్ఎస్ మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు రామిళ్ళ కిరణ్, జక్కు శ్రావణ్, రామిళ్ళ రాజబాబు, లక్ష్మి చౌదరి, మందల లక్ష్మారెడ్డి, ఊరా వెంకటేశ్వరరావు, కొండ గొర్ల వెంకటస్వామి, వంగల రాజేంద్ర చారి, ఎల్లయ్య, బోడ తిరుపతి, రమణ, ఉప్పు సంతోష్, కొండపర్తి రవి, జాగిరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బంది కృషి వల్లే అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా

## విద్యుత్ సమస్య లేకుండా చేయడమే మా లక్ష్యం

## స్టేషన్ ఘనపూర్ విద్యుత్ శాఖ డీఈ వై. రాంబాబు

స్టేషన్ ఘనపూర్,ఏప్రిల్12,మేజర్ న్యూస్(సూర్య):స్టేషన్ ఘనపూర్ పట్టణ పరిధిలో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందించడానికి కృషి చేసు న్నామని విద్యుత్ శాఖ డీఈ వై.రాంబాబు అన్నారు.ఓవర్లోడ్ సమస్య పరి ష్కారం కోసం పట్టణంలో అమర్చుతున్న విద్యుత్ నియంత్రికలను శనివారం డీఈ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా కాలంగా ప్రతీ వేసవిలో విద్యుత్ సరఫరాలో వినియోగదారులు పడుతున్న ఇబ్బం దులను గుర్తించి అనతికాలంలోనే ఉన్నత అధికారుల సహకారంతో ఘనపూర్ మున్సిపల్ పరిధిలో సరఫరాలో ఇబ్బందులను తొలగించి నిరంతరం నాణ్యమైన సరఫరా అందిస్తున్నామని తెలిపారు.విద్యుత్ సరఫరాలో సమస్య లేని ప్రాంతంగా చేయాలనే ఏకైక లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామన్నారు. అంతరాయం లేకుండా సరఫరా చేయడంలో విద్యుత్ సిబ్బంది పాత్ర కీలకమని పేర్కొన్నారు. వారి ద్వారానే సమస్యఉన్న ప్రాంతాలను గుర్తించి పరిష్కరిస్తున్నామని తెలిపారు. పట్టణమే కాకుండా స్టేషన్ ఘనపూర్ డివిజన్ పరిధిలో అవసరమున్న దగ్గర అదనపు నియంత్రికలను, స్థంబాలు,తీగలను అమర్చడం జరిగిందన్నారు. కొన్ని ఉపకేంద్రాల్లో వ్యవసాయ, గృహావసర లైటింగ్ లోడ్ సరఫరా కోసం విడి విడిగా ప్రత్యేక ఫీడర్లను అమర్చమన్నారు.




జనగాం జిల్లా పరిధిలోని ఘనపూర్ డివిజన్ పరిధిలో అదనపు నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి డివిజన్ ను ముందంజలో నిలపడానికి వినియోగదారుల సహకారంతో ముందుకు వెళ్తామన్నారు. విద్యుత్ వినియోగ దారులు విద్యుత్ బకాయిలు లేకుండా విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించి సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఏఈ ఆపరేషన్ ఘనపూర్ పి.శంకర్, లైన్ ఇన్స్పెక్టర్ ఓ.యాదగిరి,లైన్మెన్ వి.శ్రీధర్,ఏఎల్ఎం యు.నాగరాజు,కాంట్రాక్టర్ అమర్ తదితరులు పాల్గొన్నారు.



# పద్మశ్రీ వనజీవి రామయ్య మృతి దేశానికి తీరనిలోటు

## బిజెపి రాష్ట్ర యువజన నాయకులు ఉడత నాగరాజు

గణపురం రూరల్ ఏప్రిల్ 12 మేజర్ న్యూస్ సూర్య : పద్మశ్రీ వనజీవి రామయ్య మృతి దేశానికి తీరని లోటని ప్రకృతి పరిరక్షణ పట్ల అపారమైన ప్రేమతో కోట్లాది మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొం దించిన ఆయన జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకమనిబిజెపి రాష్ట్ర యువజన నాయకులు ఉడత నాగరాజు అన్నారు. సంతాపం తెలుపుతూ శనివారం నాగరాజు మాట్లాడుతూ ఇంటి పేరుని వనజీవిగా మార్చుకొని హరిత విప్లవానికి రూపకర్తగా మారారని అన్నారు. ప్రకృతి, పర్యావరణం లేనిదే మానవ మనుగడ అసాధ్యమని విశ్వసించి, ఈ సిద్ధాంతానికి తమ జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు రామయ్య అని ఆయన సేవలను కొనియాడారు.

## ప్రభుత్వ భూములు అమ్ముతున్న

### సీఎం రేవంత్ రెడ్డి

### బీఆర్ ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య




స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్12,మేజర్ న్యూస్(సూర్య):ప్రభుత్వ భూములను రక్షించాల్సిన ముఖ్యమంత్రే భూములు అమ్మడం విడ్డూరంగా ఉందని బీఆర్ ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే కడియం శ్రీహరి విమర్శించారు. స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల డా. బీఆర్ అంబెడ్కర్ విగ్రహం వద్ద మండలాధ్యక్షుడు మాచర్ల గణేష్ ఆధ్వర్యంలో శనివారం ఈ నెల 27 నజరుగనున్న బీఆర్ ఎస్ పార్టీ రజతోత్సవమహాసభకు సంబంధించిన వాల్ పోస్టర్ ను రాజయ్య ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూముఖ్యమంత్రి కంటే నేనేమన్నా తక్కువ తిన్నాన అన్నట్టు ఇనపరాతి గుట్టలపై కడియం శ్రీహరి కన్నేసాడని ఆరోపించారు. కడియంకు చెందిన28 ఎకరాల దేవనూరు భూమి బినామీ పేరుపై ఉన్నది వాస్తవమా కాదా అని ప్రశ్నించారు.28 ఎకరాల వద్ద కడియం బినామీలతో దిగిన ఫోటోలు తన వద్ద ఉన్నాయని అన్నారుదేవనూరులో కడియం శ్రీహరి తాత ముత్తాతలు సంపాదించిన ఆస్తులు ఏమీ లేవనివారిదివ్యవసాయం చేసే కుటుంబం అంతకన్నా కాదని ఎద్దేవా చేశారు.కడియం అవినీతి అక్రమాలకు నిలయమని ఆయన ఆస్తులే సజీవ సాక్షాలన్నారు. రాజకీయ జన్మనిచ్చిన స్టేషన్ ఘనపూర్ ప్రజలే ఆయనకు రాజకీయ సమాధి కట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.ఈ నెల 27 న జరిగే బీఆర్ ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభకు నియోజకవర్గం నుంచి 30 వేల మందిని తరలించే ఏర్పాట్లు చేస్తున్నామనిరాజయ్య తెలిపారు. 15 సంవత్సరాల కాంగ్రెస్ పరిపాలనలో జరిగిన అవినీతిని,అక్రమాలను, వైఫల్యాలను ఈ మహాసభలో ప్రజలకు తెలియపరచడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ మారపాక రవి,మాజీ సర్పంచ్ తాటికొండ సురేష్ కుమార్,గ్రామ శాఖ అధ్యక్షుడు మునిగెల రాజు,మాజీ ఎంపీటీసీ కనకం స్వరూప గణేష్, నాయకులు బంగ్లా శ్రీనివాస్, చింత శ్రీను,అన్నెపు అనిల్, హీరసింగ్,మహిళ నాయకురాలు పావని, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు మారపల్లి ప్రసాద్,మండలాధ్యక్షుడు గుండె మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ శోభ యాత్ర



స్టేషన్ ఘపూర్,ఏప్రిల్12,మేజర్ న్యూస్(సూర్య): హనుమాన్ జయంతి సందర్భంగా విశ్వహింద్ పరిషత్ ,భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని బస్టాండ్ వద్ద నుంచి గాంధీ చౌరస్తా మీదుగా శివాజీ విగ్రహం వరకు వీర హనుమాన్ విజయ శోభ యాత్ర ,బైక్ ర్యాలీ శనివారం ఘనంగానిర్వహించారు.ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ కేంద్రీయ స్పోక్స్ పర్సన్ రావి నూతల శశిధర్ మాట్లాడుతూ హిందువులంతా ఔరంగా జేబు మత విధానాన్ని తిప్పికొట్టాలని అన్నారు. భారత దేశం హిందు దేశమని ఈ దేశంలో అన్య మతస్తులు ప్రవేశించి హుదువులను మత మార్పిడి చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అంబెడ్కర్ రచించిన రాజ్యాంగం అందరి కోసమని అన్నారు.

# శ్వేతార్కలో ఘనంగా హనుమాన్ విజయోత్సవం



వరంగల్ లీగల్ ఏప్రిల్ 12: మేజర్ న్యూస్ (సూర్య)కాజీపేట లో కొలువై ఉన్న స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయ ప్రాంగణంలో కొలువై ఉన్న శ్రీ క్షేత్రపాలక యోగ ఆంజనేయ స్వామి వారికి శనివారం విశేష పూజలతో విజయోత్సవాన్ని నిర్వహించారు. ఉదయం స్వామివారికి పాల అభిషేకము, పంచామృత పంచవర్ణ సహస్ర ధార శ్రీ సూక్త అభిషేకం ,మన్య సూక్తంతో అభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి వడమాల పూజలు, ఆకు పూజ, హనుమాన్ చాలీసా పారాయణం, సుందరకాండ పారాయణం, సామూహికంగా నిర్వహించారు. బ్రహ్మశ్రీ కందికోట శ్రీనివాస్ శర్మ మంత్రోచ్ఛారణ, దేవాలయ వ్యవస్థాపక చైర్మన్ అయినవోలు వెంకటేశ్వర శర్మ నేత్వర్యంలో పూజలు జరగగా, భక్తులు అధిక సంఖ్యలోపాల్గొన్నారు.దేవాలయ అర్చకులు ఆనంద్ కుమార్ త్రిపాఠి, హరికృష్ణ స్వామి, మనోజ్ త్రిపాటి భక్తులకు ఆశీర్వచనం చేశారు. గంటా సీనమ్మ, బైరగోని విజయ, కోటి,వెంకటేశ్వర స్వామి దేవాలయం ఇంచార్జ్ హరిపురం సునంద, ఉమారాణి, అరుణా దేవి, మంజుల, అయితా ఉమాదేవి, కల్పన, రాంప్రకాష్, తిరునగరి సత్య ప్రకాష్, సుబ్రహ్మణ్యస్వామి దేవాలయం ఇంచార్జ్ తుమ్మ శ్రీనివాస్, వెంకట సాయి తేజ తదితరులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాద వితరణ, వడపప్పు, పానకం వితరణ, అన్నపూర్ణ భవన్లో విశేష అన్నదానాన్ని నిర్వహించారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం లోనే రైతులకు సముచిత న్యాయం

### కొనుగోలు కేంద్రాల్లోనే గిట్టుబాటు ధర

### వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి

రాయపర్తి, ఏప్రిల్ 12(మెజర్ న్యూస్ సూర్య): దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో రైతులు పండిస్తున్న సన్న వడ్లకు బోనస్ అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలోనే రైతులకు సముచిత న్యాయం జరుగుతుందని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే గిట్టుబాటు ధర లభిస్తుందని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని జతురం తండా, రాయపర్తి, మహబూబ్నగర్, బంధనపల్లి, కొత్తూరు, రాగన్న గూడెం, పెరికేడు, గట్టికల్, కొండాపురం, ఉకల్, బాలు నాయక్ తండ, సన్నూరు, వెంకటేశ్వర పల్లి, పోతిరెడ్డిపల్లి, జగన్నాథపల్లి గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర తోపాటు సన్న వడ్లకు 500 బోనస్ పొందాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అని అన్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగొద్దని ఉద్దేశంతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని అన్నారు.రైతులు కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపిఎం కిరణ్ కుమార్,మార్కెట్ డైరెక్టర్లు కాజామియా, పుల్లూరి దామోదర్, పెండ్లి మహేందర్ రెడ్డి,కృష్ణమాచార్యులు, మాచర్ల ప్రభాకర్ ఉల్లెంగుల యాదగిరి,రెంటాల గోవర్ధన్ రెడ్డి,ఎండీ అఫ్రోజ్,ఎండీ ఉస్మాన్, కేసిరెడ్డి శ్రీనివాసరెడ్డి,ఎండి నయీమ్, పాల్వంచ కోటేశ్వర్, వనజారాణి షాజహాన్ కందికట్ల రాజయ్య, ఎండి మహిముద్, ఎస్కే రఫీక్, రామా నాయక్, కందికట్ల యాకయ్య, మహేందర్ పెండ్లి మొగిలి, బాసటి కిషన్ రావు, తదితరులు పాల్గొన్నారు.





## వధూవరులను ఆశీర్వధించిన ఎర్రబెల్లి

రాయపర్తి, ఏప్రిల్ 12 (మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని గన్నారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు గడ్డం నర్సయ్య కూతురి వివాహ వేడుకలో శనివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి బహుమతులను అందజేశారు . ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, గజవెల్లి ప్రసాద్, కొమ్ము రాజు,తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని అనగదొక్కాలని చూస్తుంది

**రాజ్యాంగ పరిరక్షణకే జైబాపు జై భీమ్ జై సంవిదాన్ కార్యక్రమం**

**రాజ్యాంగ పరిరక్షణకు రాహుల్ గాంధీతో కలిసి పోరాడుదాం**

**ప్రధానిగా మోదీ రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తున్నారు**

**ఎంపీ డాక్టర్ కడియం కావ్య,ఎమ్మెల్యే కడియం శ్రీహరి**




స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్12,మేజర్ న్యూస్(సూర్య):రాహుల్ గాంధీ నేతృత్వం లో దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి రాజ్యాంగాన్ని పరిరక్షిం చుకోవాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు.శనివారం స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోనిఎస్ కన్వెన్షన్ హాలులో ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ సమావేశానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణకే జై బాపు,జై భీమ్ జై సంవిదాన్ కార్యక్రమని అన్నారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యమన్నారు. పార్లమెంట్ సాక్షిగా బీజేపీ రాజ్యాంగాన్ని అనగదొక్కాలని చూస్తుందని, భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైన ఉందని గుర్తు చేశారు. రాజ్యాంగ రక్షణకు అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలన్నారు. పార్లమెంట్ లో వరంగల్ ఎంపీగా తాను ప్రమాణ స్వీకారం చేసిన రోజు రాజ్యాంగ పుస్తకాన్ని పట్టుకొని ప్రమాణ స్వీకారం చేశానని తెలియజేశారు. మరో సారి ఈ బుక్ ను తీసుకుని ప్రజలతోపాటు ముందుకు వెళ్లాల్సిన పరిస్థితిని బిజెపి తీసుకు వచ్చిందన్నారు. బిజెపి నిర్బంధ అరాచకాలను అడ్డుకోవాలన్నారు. ఆర్ ఎస్ ఎస్ అధినేత మోహన్ భగవత్ 1947లో స్వాతంత్రం రాలేదని, రామ మందిరం నిర్మించినప్పుడే మనకు స్వాతంత్రం వచ్చిందని మాట్లాడడం స్వాతంత్రం కోసం ప్రాణాల అర్పించిన వారిని అవమానించడమేనని అన్నారు. కులాలు, మతల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ బిజెపి రాజకీయ పబ్బం గడుపుతుందని ఎంపీ విమర్శించారు. బిజెపి విద్వేశ సెగను పార్లమెంట్ సాక్షిగా ప్రతిరోజు చూసామన్నారు. ప్రధాని మోడీ చెప్పుకుంటున్న గుజరాత్ మోడల్ వరంగల్ కు సమానంగా కూడా లేదన్నారు. గుజరాత్ మోడల్ అంటే ఆదానీ అంబానీ అని ప్రజలు తెలుసుకోవాలన్నారు మణిపూర్ ఘటనపై మోడీ ఒక్కసారి స్పందించలేదని అన్నారు. మోడీకి దళితులు అన్న, ముస్లింలు అన్న పేదవాలన్న గిట్టదని తెలిపారు. అందుకే వారిపై దాడులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. మోడీ మూర్ఖత్వపు పాలనను ప్రజలు గమనిస్తున్నారని రానున్న రోజుల్లో బీజేపీకి బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. గుజరాత్ లో ఉన్న 60 శాతం మందికి బిజెపిని ఓడించాలని ఉద్దేశంతోనే ఉన్నారని తెలియజేశారు. దేశ ప్రజలకు ప్రేమ పంచాలనే సదుద్దేశంతో రాహుల్ గాంధీ పాదయాత్ర చేస్తున్నారని వెల్లడించారు. బిజెపి నాయకులు రాహుల్ గాంధీని అవమానించినా, కుల గణన చేసి దాని ప్రకారం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పిన గొప్ప నాయకుడు రాహుల్ గాంధీ అని అన్నారు. బడుగు,బలహీన, బహుజన బిడ్డల కోసం పరితపించే వ్యక్తి రాహుల్ గాంధీ అని తెలియజేసారు. ఈ పోరాటం మనకోసమే కాదు మన భవిష్యత్తు తరాల కోసమని స్పష్టం చేసారు. కాంగ్రెస్ కార్యకర్తలు రాహుల్ గాంధీ సైనికులగా పనిచేసి రానున్న ఎన్నికల్లో ప్రధానమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు.జై బాపు జై భీమ్ జై సం విధాన్ కార్యక్రమం గ్రామంలోని ప్రతి ఇంటికి చేరే విధంగా కృషి చేయాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూచాలా గ్రామాల్లో సీపీఎం, సిపిఐ గద్దెలు ఉన్నవి, కానీ కాంగ్రెస్ గద్దెలు లేవని అన్నారు.అంబెద్కర్ జయంతి రోజున 7 మండలాల్లోని అన్ని గ్రామాల్లోజై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం చేయాలని తెలిపారు.అంబెడ్కర్విగ్రహం ఉంటే అక్కడ లేదా సెంటర్ లో అందరితో ప్రతిజ్ఞ చేయించాలన్నారు.జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనేది గొప్ప నినాదమనిభారతదేశానికి స్వతంత్ర తెచ్చిన బాపును పాలకులు మర్చిపోతున్నారన్నారు.అహింసా మార్గంలోదేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన గాంధీని మర్చిపోయి గాంధీని చంపిన గాడ్సే ను పొగుడుతున్నారని విమర్శించారు.దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది గాంధీ అయితే రాజ్యాంగాన్ని అందించిన గొప్ప వ్యక్తి అంబెడ్కర్ అని కొనియాడారు. ప్రపంచ దేశాలు అంబెడ్కర్ ను మేధావి అంటుంటే బీజేపీ వాళ్ళు అంబెడ్కర్ ను అవమానపరచడం బాధాకరమన్నారు.రాజ్యాంగంలో రిజర్వేషన్ లు లేకపోతే భారతదేశం ఎప్పుడో ముక్కలు అయ్యేదన్నారు.రాజ్యాంగాన్ని మనం కాపాడుకుంటే రాజ్యాంగం మనల్ని కాపాడుతుందన్నారు.రాజ్యాంగ పరిరక్షణ కోసం అందరం కలసికట్టుగా పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి , జిల్లా కోఆర్డినేటర్ లకావత్ ధన్వంతి,జిల్లా గ్రంథాలయ ఛైర్మెన్ మారుజోడు రాంబాబు,జిల్లా ఉపాధ్యక్షుడు జగదీశ్ రెడ్డి, స్టేషన్ ఘనపూర్ మార్కెట్ ఛైరెపర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి,పీఏసీఎస్ ఛైర్మెన్ దూదిపాల నరేందర్ రెడ్డి,చిల్పూర్ గుట్ట ఛైర్మెన్ పొట్లపల్లి శ్రీధరరావు,బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు మంచాల ఎల్లయ్య,మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి,జిల్లా నాయకులు బెలిదే వెంకన్న,ఎడ్ల వెంకటస్వామి,బూర్ల శంకర్,సుధాకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.






# కాంగ్రెస్ ప్రభుత్వం పై భ్రమలు తొలగిపోతున్నాయి

**ప్రజలంతా బిఆర్ఎస్ వైపు చూస్తున్నారు**

**ఏప్రిల్ 27న జరగనున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలను**

**విజయవంతం చేయాలి**

**ముఖ్య కార్యకర్తల సమావేశంలోభూపాలపల్లి**

**మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**







భూపాలపల్లి సూర్య ప్రతినిధి/ రేగొండ ఏప్రిల్ 12 మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం పై భ్రమలు తొలగిపోతున్నాయని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. శనివారం రేగొండ మండలంలోనిరాయపల్లి, కనిపర్తి, నాగుర్లపల్లి, రేపాక గ్రామాల్లో ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమలు చేయలేని హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని ఆయన అన్నారు.ఎన్నికల మ్యానిఫెస్టో లో నేను అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి కేసిఆర్. అన్నారుఅమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను నయ వంచనకు గురి చేస్తున్న అబ్బద్దాల కోరు రేవంత్ రెడ్డనిమార్పు కోరిన ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంలో హరిగోస పడుతున్నారనికేసిఆర్ రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసిండనే రేవంత్ రెడ్డి. తన 15 నెలల పరిపాలన లోనే రూ.1,51,000 కోట్ల అప్పులు చేసిన ఘనత రేవంత్ రెడ్డధనిచేతకాని ప్రభుత్వం పోలీస్ సహాయంతో రాజ్య మేలుతున్నారనిబిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల పై అక్రమ కేసులు పెడుతున్నారని వచ్చేది కారే,మన ముఖ్యమంత్రి కేసీఆరే అని గండ్ర అన్నారు. ఏప్రిల్ 27న జరగనున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## ప్రాణానికి ముప్పు వాటిల్లకముందే ఢిల్లీలో బత్తుల సిద్దేశ్వర్ నిరాహార దీక్షను విరమింపచేయాలి

### బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు



హనుమకొండ, ఏప్రిల్ 12, మేజర్ న్యూస్ సూర్య,దేశ జనగణనలో కులగణనచేయాలని,చట్టసభలలో బీసీలకు రిజర్వేషన్లు మొదలైన డిమాండ్ల సాధన కోసం బీసీ హిందూ మహాసభ జాతీయ అధ్యక్షుడు బత్తుల సిద్దేశ్వర్ 12 రోజులుగా ఢిల్లీలో తెలంగాణ భవన్ ఆవరణలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న కేంద్ర ప్రభుత్వం స్పందించక పోవడం సిగ్గుచేటని బీసీ హక్కులసాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు విమర్శించారు. శనివారం నిరాహార దీక్షలో ఉన్న సిద్దేశ్వర్ తో ఫోన్లో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని సంఘీభావం తెలియజేశారు. నిరాహార దీక్షలో ఉన్న ఆయన చాలా నీరసంగా ఉన్నాడని ఆరోగ్య పరిస్థితి క్షీణించక ముందే కేంద్ర ప్రభుత్వం డిమాండ్స్ పై చర్చలు జరిపి నిరాహార దీక్షను విరమింప చేయాలని డిమాండ్ చేశారు. దేశ జనాభాలో సగానికి పైగాఉన్న బీసీలు పాలకుల విధానాల వలన ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అన్ని రంగాలలో తీరని అన్యాయానికి గురైనారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ జన గణనలో కులగణన జరపాలని చట్టసభలలో50 శాతం రిజర్వేషన్లు బీసీలకు కల్పించాలని, బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని ,జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించి అభివృద్ధికి సంక్షేమానికి చర్యలు చేపట్టాలని ,తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఆమోదించిన స్థానిక సంస్థల్లో, విద్యా ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లులు అమలు పరిచేందుకు తొమ్మిదవ షెడ్యూల్డ్ లో చేర్చేందుకు చర్యలుచేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. సిద్దేశ్వర్ కు ప్రాణాపాయం జరిగితే అందుకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందని వెంకట్రాములు హెచ్చరించారు.

## రాజీవ్ యువ వికాస్ పథకం అప్లికేషన్ గడువు పెంచాలి - మొగ్గం సుమన్



శాయంపేట, ఏప్రిల్ 13,మేజర్ న్యూస్ సూర్య : రాజీవ్ యువ వికాస్ పథకం కింద అప్లికేషన్ గడువు ముగుస్తున్న తరుణంలో ఆన్లైన్ సర్వర్ డౌన్ అవుతుండడం వలన అప్లికేషన్ దారులు ఆన్లైన్ సెంటర్ల చుట్టూ తిరుగుతూ అవస్థలు పడుతున్నారని దింతో అప్లికేషన్ గడువు పెంచాలని బహుజన సంక్షేమ సంఘం (బిఎస్ఎస్) ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం విలేకరులతో సుమన్ మాట్లాడుతూ అనేకమంది పేద ప్రజలు వారి పనులను పక్కకు పెట్టి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం అప్లికేషన్ చేసుకొనుటకు ఆన్లైన్ సెంటర్ల చుట్టూ తిరుగుతున్నారని, సర్వర్ డౌన్ కావడంతో అప్లికేషన్ ఆన్లైన్ కాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. చాలామంది ప్రజలు అప్లికేషన్ చేసుకొనుటకు ఆన్లైన్ సెంటర్లకు వస్తున్నారని తెలిపారు.సాంకేతిక లోపం సంబంధించి సమస్యకు పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని కోరారు.రాజీవ్ యువ వికాస్ పథకం అప్లికేషన్ గడువు పెంచాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

# కామ్రేడ్ సూరబాక నాగన్నకు విప్లవ జోహార్లు.





**-జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య.**

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,ఏప్రిల్ 12.బయ్యారం మండలం రామగుండల గ్రామ పంచాయతీలో సింగారం గ్రామానికి చెందిన కామ్రేడ్ సూరబాక నాగన్న శనివారం తెల్లవారుజామున అనారోగ్యంతో మరణించారు.1969 నుండి కమ్యూనిస్టులతో ప్రయాణాన్ని ప్రారంభించిన నాగన్న కుటుంబం ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంటూ చివరిదాకా ఆ జండాతోనే కొనసాగారు.నాగన్న తమ్ముడు సూరబాక క్రిష్ణ ఎమర్జెన్సీ కాలంలో పోలీసులచే బూటకపు ఎన్ కౌంటర్ చేయబడ్డాడు.నాగన్న భార్య కూడా పార్టీకి అండదండగా నిలబడేవారు.పోలీసు నిర్బంధం, మాఫియా ముఠా దాడులు కొనసాగిన కాలంలో కూడా వాటిని ఎదుర్కొని దృఢంగా నిలబడ్డారు.నాగన్న భార్య కరోనా కాలంలో మృతి చెందారు.ఆ తర్వాత కూడా నాగన్న పార్టీ మద్దతుదారుగా కొనసాగుతూ అమరుడయ్యాడు.నాగన్న మృతదేహంపై పార్టీ నాయకులు ఎర్ర జండాను కప్పి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్)న్యూడెమొక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య మాట్లాడుతూ నాగన్న కుటుంబం ప్రజల కోసం విలువైన త్యాగాలు చేసిందని,తుదిశ్వాస వరకు ఆదర్శ కమ్యూనిస్టుగా నాగన్న జీవించాడని అన్నారు.నాగన్న జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని యువతరం ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా డివిజన్ నాయకులు మోకాళ్ళ మురళీ కృష్ణ, బానోత్ నర్సింహా,మేకపోతుల నాగేశ్వరరావు, భూక్యా రాము,వాసం బుచ్చిరాములు,గట్ల లక్ష్మయ్య,మాడె రంగయ్య,గుగులోత్ ధర్మా,జిన్నారపు భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సువర్చలా సహిత శ్రీ ఆంజనేయస్వామి కళ్యాణ మహోత్సవం..





పరకాల రూరల్ ఏప్రిల్ 12 మేజర్ న్యూస్ సూర్య: శ్రీ సువర్చ లా సహిత శ్రీ ఆంజనేయస్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా కనులారా చూడముచ్చటగా పరకాల మండలం మలక పేట శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ చైర్మన్ అంబీర్ మహేందర్. ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. శనివారం ఉదయం తెల్లవారుజాము నుండే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో హనుమాన్ మాల దారణ ధరించిన భక్తులు హనుమాన్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు కళ్యాణం అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు కళ్యాణ మహోత్సవంలో పట్టు వస్త్రాలు ఆలయ చైర్మన్ సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కాటూరి జగన్నాథచార్యులు ఆలయ కార్య నిర్వహణ అధికారి వెంకటయ్య కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి శ్రీ భవానికుంతమేశ్వర ఆలయ చైర్మన్ రాజేశ్వరరావు పరకాల ఫర్టిలైజర్స్ షాపుల యజమానులు మరియు ఆలయ ధర్మకర్త మండలి మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణకు పోరాడుతున్న కాంగ్రెస్

**- అంబేద్కర్ ను అవమానించేలా మాట్లాడడం ప్రజల హక్కులను ఉల్లంఘించడమే**

**- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి**

**శాయంపేట, ఏప్రిల్ 12, మేజర్ న్యూస్ సూర్య :**




భారతదేశ స్వాతంత్రం, ప్రజాస్వామ్యానికి నిర్మాతగా నిలిచిన కాంగ్రెస్ ఇప్పుడు రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాటం చేస్తుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశానుసారం మండలంలోని మైలారం, హుస్సేన్ పల్లి గ్రామాలలో నాయకులతో కలిసి శనివారం జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ.. రాజ్యసభలో రాజ్యాంగంపై జరిగిన చర్చలో కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినా ప్రధాని మోదీ సమర్థించారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం, గత రాష్ట్ర ప్రభుత్వం అధికార గర్వంతో రాజ్యాంగాన్ని మారుస్తామని అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం ప్రజల హక్కులను ఉల్లంఘించడమే అని తెలిపారు. ఈ ర్యాలీల ద్వారా మహాత్మా గాంధీ, అంబేద్కర్, రాజ్యాంగం ఆదర్శాలను మరొకసారి జాతికి తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ పరిశీలకులు ప్రణయ్ దీప్ మండల నాయకులు చల్లా చక్రపాణి, మారపల్లి రవీందర్,వైనాల కుమారస్వామి,చిందం రవి,డి టి రెడ్డి ప్రకాష్ రెడ్డి,చిట్టి రెడ్డి రాజిరెడ్డి,జంగారెడ్డి ఐలయ్య, మామిడిపల్లి సాంబయ్య, మసికే కుమారస్వామి, మారపల్లి కట్టయ్య,లడే రాజ్ కుమార్,నర్సయ్య పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి టీవీ ఛానల్,పత్రికలు ప్రజలే

- గత ప్రభుత్వం తాలు పేరుతో దోచుకున్నారు
- వరి కోతలు మొదలైన వెనువెంటనే కొనుగోలు కేంద్రాలు......
- రైతులకు టోకెన్ నెంబర్ కేటాయించాలి
- వర్ష సూచనలు ఉండడంతో అధికారులు అప్రమత్తంగా ఉండాలి



మరిపెడ,ఏప్రిల్ 12,మేజర్ న్యూస్(సూర్య):కాంగ్రెస్ ప్రభుత్వానికి టీవీ ఛానళ్లు పత్రికలు ప్రజలే అని,70 సంవత్సరాలు పరిపాలించిన పార్టీకి ఏ ఒక్క చానలు లేవు అని,10 సంవత్సరాలు పరిపాలించిన పార్టీకి ఐదు చానళ్లు,రెండు పత్రికలు ఉన్నాయి అని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ అన్నారు.శనివారం తాళ్లఉకల్,వీరారం గ్రామాలలో చామంతి,సహజ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు టోకెన్ నెంబరు కేటాయించి వెనువెంటనే కాంటాలు వెయ్యాలి అన్నారు.వర్ష సూచనలు ఉండడంతో అధికారులు అప్రమత్తంగా ఉండాలని.కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికీ రైతుల పక్షపాతి అని గత ప్రభుత్వంలో మాదిరిగా దళారులంద కొన్నక కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం కాంగ్రెస్ నైజం కాదని రైతులు వరి కోతలు మొదలుపెట్టిన నాటి నుండి ధాన్యం కొనుగోలు కేంద్రంలో చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులకు 10 రోజుల లోపే వారి ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందన్నారు.గత పాలకులు క్వింటాలకు 10 కేజీలు తరుగు తీసి రైతుల నుంచి దోచుకున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తాలు లేకుండా పట్టిన నాణ్యమైన ధాన్యాన్ని ప్రభుత్వం తీసుకొని చిత్తశుద్ధితో రైతులకు బోనస్ తో పాటు సకాలంలో నగదు చెల్లిస్తున్నామన్నారు.గత బిఆర్ఎస్ పాలనలో రైస్ మిల్లర్లు మాత్రమే బాగుపడ్డారని రైతులు మోసపోయారని ఆక్షేపించారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా పాలన ప్రజాహిత సంక్షేమాలు అభివృద్ధి సమ పాలనలో అందిస్తూ ముందుకు సాగుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి,దిగజర్ల పట్టాభి,గ్రామ పార్టీ అధ్యక్షులు బుర్ర యాదగిరి, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు విజయ్,మరిపెడ మండల యూత్ ఉపాధ్యక్షులు సురేష్, అజ్మీర సిరి నాయక్, హరి సింగ్,బానోతు ఈర్య,శంకర్,బుర్ర వెంకన్న,లింగయ్య, లింగమల్లు,వీరన్న,యూత్ నాయకులు బుర్ర నవీన్,బల్లెం మహేష్,కొప్పుల గోపి,భావుసింగ్,దాసరి చంద్రయ్య,వీవో గ్రామ అధ్యక్షురాలు చింతల మాధవి,సమత,కొప్పుల రాణి, అధ్యక్షురాలు ఎర్రోజు మంజుల,జ్యోతి,కమిటీ సభ్యులు బండి సుభద్ర ఉమా,ఏపిఎం రాములు, ఏవో వీరాసింగ్,ఏఈవో శ్వేత కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు

## గ్రీన్ స్పోర్ట్స్ ను ప్రారంభించిన డి వై ఎస్ ఓ జిల్లా అధికారి టీవీఎస్ సత్యవేణి.



నర్సంపేట, ఏప్రిల్ 12, మేజర్ న్యూస్ (సూర్య)నర్సంపేట పట్టణం వరంగల్ రోడ్డు లో గల గ్రీన్ స్పోర్ట్స్ ను ప్రారంభించిన డి వై ఎస్ ఓ జిల్లా అధికారి టీవీఎస్ సత్యవేణి. ఈ సందర్భంగా మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలోని క్రీడాకారులకు వారి క్రీడా నైపుణ్యాన్ని పెంచుకోవడానికి అన్ని ఆట వస్తువులను ఒకే ప్రదేశంలో విధంగా ఉండే ఏర్పాటు చేసిన గ్రీన్ స్పోర్ట్స్ వారిని అభినందించారు. అదేవిదంగా క్రీడాకారులకు గ్రీన్ స్పోర్ట్స్ వారు చేయిత అందిస్తారని అందించాలని గ్రీన్స్ స్పోర్ట్స్ వారిని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ స్పోర్ట్స్ డైరెక్టర్స్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి, కామగోని శ్రీనివాస్, రాయిడి దుష్యంత్ రెడ్డి,గోనె యువరాజు, నాయిని వేణు, మెరుగు మోహన్, కుండె సురేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పులిగిల్ల ప్రాథమికోన్నత పాఠశాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు





నడి కూడ ఏప్రిల్ 12 మేజర్ న్యూస్ సూర్య:డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజును ముందస్తుగా నడికుడ మండలం పులిగిల్ల ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. భారత రాజ్యాంగ పితామహుడు అయిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ శ్రామికులు మహిళలు మరియు అంటరానితనం నిర్మూలన కోసం తన పని మరియు జీవితాన్ని అంకితం చేసిన అంబేద్కర్ గౌరవార్థం ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి జరుపుకోవడం జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వం సెలవు ప్రకటించినందున ముందస్తుగా ప్రాథమికోన్నత పాఠశాల పులిగిల్లలో అంబేద్కర్ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుల్యాల సంపత్ రెడ్డి మాట్లాడుతూ దళితుల పట్ల నాడు ఉన్న వివక్షను రూపుమాపేందుకు అంబేద్కర్ తన జీవితకాలం చేసిన పోరాటం మరువలేనిదని అంటరానితనంపై ఆయన చేసిన అలుపెరుగని పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొనడం జరిగింది. సీనియర్ ఉపాధ్యాయులు కట్కొజ్జుల సతీష్ కటుకోజ్వల సతీష్ మాట్లాడుతూ అనేక దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసిన అంబేద్కర్ భారతదేశానికి దృఢమైన రాజ్యాంగాన్ని అందించారని కొనియాడారు. రాజ్యాంగ నిర్మాతగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు చరిత్ర ఉన్నంతకాలం పదిలంగా ఉంటుందని చెప్పడం జరిగింది. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి రిజర్వేషన్లు కల్పించి వారి జీవితాల్లో వెలుగు నింపారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉమా, పద్మ ,కవిత ఆదిలక్ష్మి మరియు ప్రదీప్ మరియు రాజేష్ అంగన్వాడి టీచర్లు రాజేశ్వరి ఏ పి సి చైర్మన్ పబ్బసరిత హాజరై ఘనంగా నివాళులర్పించడం జరిగింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వేషధారణ వేసిన మూడో తరగతి విద్యార్థి పహింను పలువురు తల్లిదండ్రులు విద్యాభిమానులు అభినందించారు.

# చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో మరో జలియన్వాలాబాగ్..





నడికూడ ఏప్రిల్ 12 మేజర్ న్యూస్ సూర్య:నడికుడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో జలియన్వాలా బాగ్ సంఘటనను పురస్కరించుకొని ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఆధ్వర్యంలో ఆ సంఘటనను కనులకు కట్టినట్లుగా విద్యార్థుల ద్వారా నాటకీకరణ చేయించడం విద్యార్థులను, ఉపాధ్యాయులను ప్రజలను ఆకట్టుకున్నది. జలియన్వాలా బాగ్ ప్రదేశంలో మరణించిన భారతీయుల స్తూపానికి విద్యార్థులు ఉపాధ్యాయులు అందరూ నివాళులర్పించారు.అనంతరం అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ 1919 ఏప్రిల్ 13 న భారత నేల రక్తంతో తడిసిన రోజు అని, దుర్మార్గపు చట్టాన్ని వ్యతిరేకించినందుకు బ్రిటీష్ వారు ఆడిన రక్తపు క్రీడ అని, బ్రిటీషు ప్రభుత్వం ఆమోదించిన "రౌలత్ చట్టం" ప్రకారం పోలీసులు ప్రజలను అనుమానితుల పేరుతో ఎటువంటి విచారణ లేకుండా, రెండు సంవత్సరాలపాటు నిర్బంధించవచ్చుఅని, ఈ చట్టానికి వ్యతిరేకంగా ఉద్యమించిన సైపుద్దిన్ క్లిచ్, సత్యపాల్ సింగ్లను ప్రభుత్వం అరెస్ట్ చేసింది. వీరి అరెస్ట్ కు వ్యతిరేకంగా ప్రజలు అమృత్సర్ లోని జలియన్ వాలాబాగ్ లో సమావేశం అయ్యారు అని ఈ సమావేశంలో హన్స్ రాజ్ అనేవ్యక్తి ప్రసంగిస్తున్నప్పుడు, అప్పటి సైనిక అధికారి జనరల్ డయ్యర్ ఎటువంటి ముందస్తు హెచ్చరికలు లేకుండానే, నిరాయుధులైన ప్రజలపై 1650 రౌండ్ల కాల్పులు పది నిమిషాల పాటు,379 మరణాలు, రెండువేల మందిని గాయపరిచారు,అనేక మంది ప్రజలు ప్రాణాలు కాపాడుకొనుటకు అక్కడి బావిలో దూకారనీ,తుటాలు తగలి చాలామంది చనిపోయారు అని అన్నారు.ఈ సంఘటనలో వందలమంది ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటనయే భారతదేశ చరిత్రలో జలియన్ వాలాబాగ్ దురాగతంగా నిలిచిపోయిందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మేకల సత్యపాల్, ఐ ఈ ఆర్ టి రమేష్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతురాలు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్



దంతాలపల్లి,ఏప్రిల్ 12 (సూర్య న్యూస్):దంతాలపల్లి మండలం గున్నెపల్లి గ్రామానికి చెందిన తండ సరోజన ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, బాధిత కుటుంబాన్ని డోర్నకల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ శనివారం పరామర్శించారు.మృతురాలు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను ఓదార్చి,ప్రగాఢ సానుభూతిని తెలిపారు.వారి వెంట నూకల వెంకటేశ్వర్ రెడ్డి,ఓలాద్రి మల్లారెడ్డి,వెంకట్ రెడ్డి,మద్దుల సుధాకర్ రెడ్డి,తండా యాకసాయిలు,తండ శ్రీను,ఉప్పల లింగన్న,ఉప్పల కృష్ణ,తండా వెంకన్న,బయ్య వెంకన్న తదితరులు ఉన్నారు.

సూర్య
www.suryaa.com



## శ్రీ అభయ ఆంజనేయస్వామి దేవాలయంలో ఘనంగా హనుమాన్ విజయోత్సవం



కాజీపేట ఏప్రిల్ 12 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట జూబ్లీ మార్కెట్ లోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రధానార్చకులు జాగల్లపుడి శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో హనుమాన్ విజయోత్సవం సందర్భంగా భక్తుల సమక్షంలో ఆంజనేయ స్వామి వారికి పాలాభిషేకం, సింధూర విలేఖనం, ఆకు పూజ నిర్వహించి వడమాల, పూలమాల, తమలపాకుల మాలలు వేసి విశేష పూజలు జరిపించడం జరిగింది. పూజా అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ అందించిన దేవాలయ కమిటీ సభ్యులు.

## గుండెపోటుతో మాజీ సర్పంచ్ మృతి



భీమదేవరపల్లి, ఏప్రిల్ 12(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రాంనగర్ గ్రామ మాజీ సర్పంచ్ పార్నంది వెంకటయ్య (55) గుండెపోటుతో మృతి చెందారు. శనివారం ఉదయం వ్యవసాయ పనుల నిమిత్తం బావి దగ్గరకు వెళ్లిన వెంకటయ్య ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. వెంటనే స్థానిక ఆసుపత్రికి తీసుకువెళ్లగా అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. వెంకటయ్య మృతితో గ్రామ ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అందరితో కలివిడిగా ఉండే దళిత నాయకుడు వెంకటయ్య మృతి తీరని లోటని పలువురు నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. వెంకటయ్య పార్థివ దేహానికి దళిత, బహుజన, ప్రజా సంఘాల నాయకులు నివాళులర్పించారు.

## అనారోగ్యంతో మాకుల దేవాలయ అటెండర్ మృతి..



మరిపెడ,ఏప్రిల్ 12,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మున్సిపాలిటీకి చెందిన మచ్చర్ల ఉప్పలయ్య (44) మాకుల వెంకటేశ్వర స్వామి ఆలయంలో అటెండర్ గా పనిచేస్తున్నాడు.గత రెండు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్నా ఉప్పలయ్యను కుటుంబ సభ్యులు పలు ఆసుపత్రుల్లో చికిత్స అందించారు. అయినప్పటికీ పరిస్థితి విషమించి ఉప్పలయ్య శనివారం మృతి చెందాడు. మృతునికి భార్యతో పాటు కుమారుడు,కుమార్తె ఉన్నారు.

## సమస్యను పరిష్కరించకపోతే ఉద్యమించక తప్పదు...ఆడహాక్




కాజీపేట ఏప్రిల్ 12 మేజర్ న్యూస్ (సూర్య) మడికొండ డంపింగ్ యాడ్ తరలింపు ప్రజా ఐక్య ఉద్యమం వారు కాజీపేట మీడియా పాయింట్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మడికొండ గ్రామపంచాయతీగా ఉన్నప్పుడు 2009 లో అనగా 15 సంవత్సరాల క్రితం పరిశుభ్రత పర్యావరణ పరిరక్షణ ప్రజల సంక్షేమం కోసం చెత్త చెదారాన్ని ఎప్పటికప్పుడు శుద్ధి చేసి ఏ విధమైనటువంటి హాని కలగకుండా తగిన చర్యలు తీసుకుంటామని, డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసినప్పుడు దాని చుట్టూ ఎత్తైన ప్రహరీ గోడ నిర్మించి ఏ రోజు చెప్తాను ఆ రోజే రీసైక్లింగ్ చేసి చెత్త నుండి ఎరువు మరియు విద్యుత్తు ఉత్పత్తి చేస్తామని దీనివల్ల మడికొండ తో పాటు చుట్టూప్రక్కన గ్రామాల ప్రజలకు ఏ విధమైన ఇబ్బంది ఉండదు అని ప్రభుత్వం హామీ మేరకు డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేశారు. ప్రభుత్వం చెప్పిన విధంగానే కొన్ని రోజులు (రీసైక్లింగ్) పునం శుద్ధి చేశారు. కానీ మడికొండ గ్రామాన్ని వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధిలోకి చేర్చిన తరువాత మడికొండ మరియు చుట్టుపక్కల గ్రామాలను జిహెచ్ఎంసి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేశారు. అప్పటినుండి వరంగల్ అర్బన్ మరియు రూరల్ మొత్తం 66 డివిజన్లోని సేకరించిన తడి మరియు పొడి చెత్త నే కాకుండా నగరంలో చచ్చిపోయిన జంతు కళేబరాలను, ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆసుపత్రుల నుండి వాడిపడేసిన మందులు, పరికరాల వ్యర్థాలు, ప్రసవించి మరణించిన పిల్లల మృతదేహాలు, సర్జరీ చేసి నా మానవ శరీర అవయవాలు(వైద్య వ్యర్థాలను) పరిశ్రమల వ్యర్థాలు ప్లాస్టిక్ వ్యర్థ వ్యర్థాలు చికెన్ మటన్ చేపలు షాపులలో నుండి సేకరించిన వ్యర్థాలు మొదలైనవి ప్రతిరోజు దాదాపుగా 400ల టన్నులకు పైగా వివిధ వాహనాల ద్వారా రేయి పగలు తరలించబడుతుంది. కానీ ఇక్కడ ఎటువంటి రీసైకిలింగ్ ప్రాసెస్ చేయకపోవడం వలన డంపింగ్ యార్డ్ కొన్ని మీటర్ల ఎత్తులో పేరుకుపోయి గుట్టలను తలపిస్తున్నాయి. చెత్తను తగలబెట్టడం వల్ల, వర్షపు నీటిలో చెత్త తగలడం వలన, భూగర్భ జలాలు కలుషితమై ఒక్క మడికొండే కాకుండా చుట్టుపక్కల గ్రామాలైన రాంపూర్, ధర్మసాగర్, రాపాక పల్లె, ఉనికి చర్ల, సోమిడి, వెస్ట్ సిటీ గ్రామాలు విష వాయువుతో కూడిన పొగతో వాయు కాలుష్యం, నేల వృత్తికలు దెబ్బ తినడం, జల కాలుష్యంతో ప్రజలు జ్వరం, దగ్గు, జలుబు, శ్వాసకోశ, ఉదర, చర్మ సంబంధిత వ్యాధులకు చిన్న పెద్ద తేడా లేకుండా గుర్రై అకాల మరణాలకు గురవుతున్నారు. ప్రజలు ఎన్నో రకాలుగా అవస్థలు పడుతూ.... సమస్య పరిష్కారం కోసం ప్రజలందరూ ఏకమై ఐక్యతతో అడ్ హక్ కమిటీని ఏర్పాటు చేసుకొని ఉద్యమాలు చేపట్టడం వలన రాష్ట్రం స్థాయిలో ఒక కదలిక వచ్చింది కాబట్టి డంపింగ్ యార్డ్ కి తాత్కాలిక పరిష్కారం లభించింది. కానీ, తాత్కాలిక పరిష్కారం కాకుండా శాశ్వత పరిష్కారం చూపి డంపింగ్ యార్డ్ను తరలించి ప్రజలు పరిశుభ్రమైన వాతావరణం లో బ్రతికేలా మానవ హక్కులను పరిరక్షించాలని, డంపింగ్ యార్డ్ ను మడికొండ నుండి పూర్తిగా తరలిస్తే తప్ప మనం కనీసం జీవితాన్ని కొనసాగించగలుగుతాం భావితరాల వారికి మంచి పర్యావరణాన్ని ఇవ్వగలుగుతాం మన పిల్లలు స్వచ్ఛమైన గాలి పెంచాలన్న స్వచ్ఛమైన నీరు త్రాగాలన్న ఆరోగ్యపరమైన జీవనం గడపాలన్న డంపింగ్ యార్డ్ ను తరలించే వరకు మడికొండ సబండ జనం ఉద్యమించవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని డంపింగ్ యార్డ్ కమిటీ ప్రజాప్రతినిధులకు ప్రభుత్వ అధికారులకు ఇప్పటికే ఎన్నో వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది తరలింపుకు హామీ ఇస్తున్నారు కానీ తరలింపు వేగవంతం కావాలంటే తరలించే వరకు మనం అంత రాజకీయాలకు అతీతంగా ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమిస్తూనే ఉంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ఎం ఎర్రగట్టు స్వామి, దువ్వ నవీన్, బులికొండ రాజు, బసంతపుర రకం యాదవ్, బొమ్మిశెట్టి వేణుగోపాల్, పెద్ది సత్యనారాయణ, కె కుమార్ బాబు, తౌటిరెడ్డి కర్ణాకర్ రెడ్డి, బొలికొండ వినోద్, బోగి మహేందర్, పి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## "గావ్ చలో-బస్తీ చలో"అభియాన్

## కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ శాసనసభ్యులు ధర్మారావు.





నర్సంపేట, ఏప్రిల్ 12, మేజర్ న్యూస్ (సూర్య):రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు గావ్ చలో బస్తీ చలో కార్యక్రమన్ని బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ అధ్యక్షతన ముచ్చింపుల గ్రామ బూత్ అధ్యక్షులు ఊటుకూరి చిరంజీవి ఆధ్వర్యంలో "గావ్ చలో బస్తీ చలో" కార్యక్రమాన్ని మాజీ శాసనసభ్యులు రాష్ట్ర పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మార్తినేని ధర్మారావు పార్టీ జెండాని ఆవిష్కరించి ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని హనుమాన్ దేవాలయాన్ని సందర్శించి దేవాలయ పరిసర ప్రాంతాల్లో శుద్ధి చేశారు.గ్రామంలోని నిరుపయోగంగా ఉన్నటువంటి పల్లె దావకాన మరియు ఉపయోగానికి రాని గ్రామపంచాయతీని సందర్శించి గ్రామంలోని కార్యకర్తలతో కలిసి ప్రతి ఒక్క గల్లి గల్లి తిరిగారు. గ్రామంలోని ముఖ్యమైన కూడలిలో మహిళలతో గ్రామ పెద్దలతో కలిసి కేంద్ర ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లాభర్దిదారుల కుటుంబాలకు కేంద్రం ఇచ్చినటువంటి పథకాల గురించి వివరించారు. అనంతరం ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి ధర్మారావు మాట్లాడుతూ గత 45 ఏళ్ళ ప్రయాణంలో కార్యకర్తల త్యాగం శ్రమ సేవ భావంతో బిజెపి ప్రజల విశ్వాసాన్ని చూరగొంది అన్నారు.ఈ ప్రయాణంలో ఆరు సంవత్సరాలు అటల్ బీహార్ వాజ్పేయి గారి నేతృత్వంలో ఆ తర్వాత గత 11 సంవత్సరాలుగా నరేంద్ర మోడీ గారి శక్తివంతమైన నాయకత్వంలోని ఏర్పడ్డ బిజెపి ప్రభుత్వాలు దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తూ ప్రపంచ వేదికలపై దేశ ప్రతిష్టను ఇనుమడింప చేసారన్నారు. తెలంగాణ అభివృద్ధికి మోడీ ప్రభుత్వం ఘనంగా కృషి చేస్తుంది అని రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ ప్రారంభించడం ద్వారా రాష్ట్ర రైతులకు ఎరువుల కొరత లేకుండా చూశారు అని గుర్తు చేశారు.రాష్ట్ర రైతంగానికి అవసరమైన ఎరువులు విత్తనాలు యంత్రికరణ మద్దతు ధర కిసాన్ సమ్మన్ నిధి సాయం బీమా రుణాలు అందుబాటులోకి తీసుకువచ్చి వ్యవసాయ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నామని అన్నారు.గత 11 ఏళ్లలో మోడీ ప్రభుత్వం 10 లక్షల కోట్ల రూపాయలు తెలంగాణ అభివృద్ధికి సంక్షేమానికి వేచించిందని అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి , నియోజకవర్గ కంటెస్టెడ్ అభ్యర్థి కమ్మంపాటి పుల్లారావు , రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు వడ్డేపల్లి నరసింహారాములు , గొట్టికొప్పుల రాంబాబు ,జిల్లా కార్యదర్శి తడుక అశోక్ గౌడ్ ,జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ ,పార్లమెంట్ కో కన్వీనర్ రామచందర్ రెడ్డి ,జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి ,ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు మరియు నల్లబెల్లి మండల నాయకులు పాల్గొన్నారు.

## హిందూవులు అంతా ఏకమై ధర్మరక్షణ కోసం పనిచేయాలి

**శ్రీ శ్రీ శ్రీ శ్రీకాంతేంద్ర స్వామి**







నర్సంపేట ,ఏప్రిల్ 12, మేజర్ న్యూస్ (సూర్య):విశ్వహిందూ పరిషత్-బజరంగ్దళ్ నర్సంపేట ప్రఖండ ఆధ్వర్యంలో వీర హనుమాన్ శోభాయాత్ర ఘనంగా శనివారం నిర్వహించారు,ఈ కార్యక్రమంలో శ్రీ మత్ జగద్గురు శ్రీశ్రీశ్రీ శ్రీకాంతేంద్ర స్వామీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ దేశంలో హిందూ ధర్మాన్ని కాపాడాలి అంటే ప్రతి ఒక్క యువకుడు కంకణబద్ధుడై హనుమంతుని వలె పనిచేయాలని సూచించారు, హనుమంతుడు ధర్మం కోసం పనిచేసే వాడు అని , ఆయనను యువత స్ఫూర్తిగా తీసుకొని ప్రతీ ఒక్కరు హైందవ ధర్మ రక్షణ కోసం పని చేయాలని అన్నారు, హనుమంతుడు ధైర్య సాహసాలకు ప్రతీక అని, హనుమంతుడు, రామ లక్ష్మణులు ప్రతినిత్యం హైందవ ధర్మ సంస్థాపన కోసం పనిచేశారని, హనుమంతుడు ధర్మం కోసం లంకను తగలబెట్టడానికి కూడా వెనకడుగు వేయలేదు అని మనం కూడా హైందవ ధర్మానికి కష్టం వస్తే హిందూ యువతీ,యువకులు కోట్లడాలని పిలుపునిచ్చారు.అలాగే ప్రతీ ఇంట్లో భగవత్ గీతను తప్పకుండా చదవాలని సూచించారు, ప్రతి ఇంట్లోని హిందూ యువతీ యువకులు విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ వంటి హిందూ సంఘాలలో చేరి ధర్మరక్షణకై పాటుపడాలని స్వామి అన్నారు.అలాగే ఈ కార్యక్రమంలో సుమారుగా 1000 మందికి పైగా భక్తులు పాల్గొనారని విశ్వహిందూ పరిషత్ నర్సంపేట ప్రఖండ కార్యదర్శి వేల్పుల శ్రీధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిషత్ నర్సంపేట ప్రఖండ అధ్యక్షులు చొల్లేటి జగదీష్, నర్సంపేట ఆర్ఎస్ఎస్ సంఘచాలకులు మోతే సమ్మిరెడ్డి,విశ్వహిందూ పరిషత్ జిల్లా సహ కార్యదర్శి మల్యాల రవి, ప్రఖండ కార్యదర్శి వేల్పుల శ్రీధర్, బజరంగ్దళ్ నర్సంపేట కన్వీనర్ శోభన్, విశ్వహిందూ పరిషత్ నర్సంపేట ప్రఖండ ఉపాధ్యక్షులు రవీందర్ శర్మ, విభూది శివ కుమార్,భాషబోయిన వెంకటేష్, గజ్జల దేవేందర్, చరణ్, వీరన్న, క్రాంతి కుమార్, రాజేందర్, రాజు, భీమ్ రాజ్, హరీష్, కుమార్, ముస్కూ రాజేందర్, అరవింద్, శ్రీకాంత్, సుదర్శన్,గణేష్ అలాగే వివిధ హిందూ సంఘాల బాధ్యులు మరియు ప్ర

# రాజ్యాంగ పరిరక్షణకు అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలి







**జై బాబు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో కట్కూరి.**

పరకాల రూరల్ ఏప్రిల్ 12 మేజర్ న్యూస్ సూర్య:రాజ్యాంగ పరిరక్షణకు అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలని, కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వ నిరంకుశ పాలన కు చరమగీతం పాడాలని పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి అన్నారు. శనివారం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల మండలం అలియాబాద్ పోచారం గ్రామాలలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్ష కార్యదర్శులు సమన్వయ కమిటీల ఆధ్వర్యంలోజై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి హాజరయ్యారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం గ్రామాలలో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.మన రాజ్యాంగాన్ని మనం రక్షించుకోవాలనీ పోరాటం చేయాల్సిన పరిస్థితి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొని వచ్చిందని అన్నారు .ప్రతి గ్రామానికి,ప్రతి వీధికి, ప్రతి ఇంటికి వెళ్లి రాజ్యాంగానికి జరుగుతున్న ప్రమాదాన్ని వివరిస్తున్నామన్నారు. దేశవ్యాప్తంగా గత 11సంవత్సరాలుగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి రాజ్యాంగాన్ని అవమాన పరుస్తూ, రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ అప్రజాస్వామ్య పాలనను కొనసాగిస్తుందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను భారత రాజ్యాంగం పై బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల సమన్వయ కమిటీ సభ్యులు అలియాబాద్ పోచారం కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు గ్రామాల సమన్వయ కమిటీ సభ్యులు కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ళలో జ్యోతిరావు పూలే





ఆత్మకూరు , ఏప్రిల్ 12, మేజర్ న్యూస్ (సూర్య):హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ళ గ్రామంలో మేడ ప్రవీణ్ మరియు కళాకారులు వంగేటి రాజమౌళి హర్షం జనార్ధన్ మొదలగువారు మహాత్మ జ్యోతిరావు పూలే మరియు సావిత్రి బాయి పూలే విగ్రహాలను గ్రామంలోని ఉద్యోగులు అందరూ విరాళాలు ఇచ్చి పూలే విగ్రహ నిర్మాణ కమిటీ ఏర్పాటుచేసి, ప్రొఫెసర్ కంచ ఐలయ్య సార్ బహుజన ఉద్యమ పాటల రచయిత మరియు ప్రజావాగ్గేయకారులు మచ్చ దేవేందర్ గారు అరుణోదయ కమిటీ విమలక్క ఎన్ ఐ టి ప్రొఫెసర్ కోలా ఆనంద్ కిషోర్ మరియు గ్రామంలోని గెజిటెడ్ ఉద్యోగులు పూలే సావిత్రిబాయి దంపతుల విగ్రహాలను ప్రతిష్టించి నారు. తరువాత విమలక్క పాటలతో మచ్చ దేవేందర్ గారి గేయములతో ఎన్ ఐ టీ ప్రొఫెసర్ కోలా ఆనంద్ కిషోర్ గారి ప్రసంగంతో సభను ఉర్రూతలూగించారు.

# రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రకు ప్రజల నీరాజనం



భీమదేవరపల్లి, ఏప్రిల్ 12(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రకు ప్రజలు నీరాజనం పడుతున్నారు. శనివారం భీమదేవరపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కొనసాగించారు. కాంగ్రెస్ నాయకులు మాచర్ల సదానందం ఆధ్వర్యంలో ప్రారంభమైన పాదయాత్ర మహిళల కోలాటం, నృత్యాలతో ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్, రాజ్యాంగం గొప్పతనాన్ని ప్రజలకు వివరించారు. పాదయాత్రలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు చిట్టెంపల్లి ఐలయ్య, మాజీ మండల అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్, నాయకులు బొజ్జపూరి అశోక్ ముఖర్జీ, కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, జక్కుల అనిల్, గజ్జల సురేష్, పోగుల శ్రీకాంత్, నారగోని నరేందర్, గుడికందుల రాజు, పచ్చునూరి కరుణాకర్, వల్లెపు మహేందర్, మాడుగుల సంపత్, చిట్టెంపెల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.